జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 359 విశాఖపట్నం | మంగళవారం 13 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

### అమరావతి రైతుల రెండో విడత...

# మహా పాదయాత్ర ప్రారంభం

## అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు పాదయాత్ర

అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: రాజధాని రైతులు చేపట్టిన మహా పాదయాత్ర నేటితో వెయ్యి రోజులకు చేరింది. మరోవైపు వారు రెండో విడత మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వెంకటపాలెం గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, స్వామివారి రథాన్ని ముందుకు నడిపి పాదయాత్రను ప్రారంభించారు. అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు దాదాపు 1,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది.




నవంబర్ 11న అరసవల్లిలో పాదయాత్ర ముగుస్తుంది. రాజధాని పరిధిలో ఉన్న 29 గ్రామాల రైతులు, మహిళలు, రైతు కూలీలు విడతల వారీగా పాదయాత్రలో పాల్గొననున్నారు. 60 రోజుల పాటు 12 పార్లమెంటు, 45 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర కొనసాగనుంది. తొలి రోజు వెంకటపాలెం, కృష్ణాయపాలెం, పెనుమాక, ఎర్రబాలెం మీదుగా మంగళగిరి వరకు పాదయాత్ర కొనసాగనుంది. పాదయాత్ర చేస్తున్న వారు ఈ రాత్రికి మంగళగిరిలోనే బస చేయనున్నారు. మరోవైపు అమరావతి రైతుల పాదయాత్రకు పలు రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. పాదయాత్రలో టిడిపి, బిజెపి, జనసేన, సీపీఐ పార్టీలకు చెందిన కొందరు నేతలు పాల్గొననున్నారు.

# పాఠశాల విద్యార్థులకు టోల్ ఫ్రీ నంబర్



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖపై నిర్వహించిన క్యాంప్ సీఎం వైయస్ జగన్ సమీక్ష నిర్వహించారు. నాడు – నేడు కింద పనులు పూర్తిచేసుకున్న స్కూళ్ల ఆడిట్ వివరాలను ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులు సీఎంకు అందించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఈ విధంగా మాట్లాడారు.. 'నాడు – నేడు కింద పనులు పూర్తిచేసుకున్న స్కూళ్లపై – ప్రతి నెలా ఆడిట్ నిర్వహించాలి. స్కూళ్లకు కల్పించిన సౌకర్యాలు బాగున్నాయా? లేదా? అన్నది పరిశీలన చేయాలి. అలాగే అవసరమైన చోట వెంటనే పనులు, మరమ్మతులు చేయించాలి. స్కూళ్ల మెయింటెనెన్స్ ఫండ్‌ను వాడుకుని స్కూళ్ల నిర్వహణలో ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలి. ఎలాంటి సమస్యలున్నా తెలియజేయడానికి వీలుగా ప్రతి స్కూల్‌లో టోల్ ఫ్రీ నంబర్ 14417 విద్యార్థులకు కనిపించేలా ప్రదర్శించాలి. వచ్చే ఏడాది జూన్‌లో స్కూళ్లు తెరిచే నాటికి పిల్లల చేతికి విద్యాకానుక కచ్చితంగా అందజేయాలి. యూనిఫామ్ కుట్టు ఛార్జీలను విద్యాకానుక ప్రారంభం రోజునే తల్లుల ఖాతాల్లో జమ కావాలని' సీఎం జగన్ అదికారులను ఆదేశించారు. సీఎం జగన్ తాజా ఆదేశాల్లో భాగంగా సచివాలయ ఉద్యోగులు స్కూళ్ల నిర్వహణలో భాగస్వామ్యం కానున్నారు.



## 2023లో 'వెలుగొండ'కు నీరిస్తాం: అంబటి

పెద్దదోర్నాల (ప్రకాశం) : వెలుగొండ ప్రాజెక్టుకు 2023 సెప్టెంబర్‌లో శ్రీశైలం జలాలు ఇస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆ మేరకు పనులు జరుగుతున్నాయని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ప్రాజెక్టుపై సమీక్షలో భాగంగా సోమవారం వెలుగొండ ప్రాజెక్టు మొదటి, రెండవ టన్నెల్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ నిర్వాసితులతో ఆర్ఆర్ ప్యాకేజీ గురించి సమీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, నీటిపారుదలశాఖ సిఇ ఆర్. మురళీనాథ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ అడుగుజాడల్లో నడుస్తా..

## బ్రిటన్ పార్లమెంట్‌లో రాజు చార్లెస్–3 తొలి ప్రసంగం

లండన్ : బ్రిటన్ రాజుగా చార్లెస్–3 మొదటిసారిగా పార్లమెంట్‌లో సోమవారం ప్రసంగించారు. నిస్వార్థపు సేవకు నిలువెత్తు రూపం తన తల్లి ఎలిజబెత్–2 అని, ఆమె అడుగుజాడల్లోనే తానూ నడుస్తానని ఆయన ప్రతిన చేశారు. ఎంతో విలువైన, రాజ్యాంగబద్ధమైన పాలనా సూత్రాలను పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. మన ప్రజాస్వామ్యానికి సజీవమైన సాక్ష్యం, పార్లమెంట్ అనిఆయన అభివర్ణించారు. కొత్త రాజుకుతాము విధేయంగా వుంటామని పార్లమెంట్ సభ్యులందరూ ప్రతిన చేశారు. ఆ తర్వాత స్పీకర్ సర్ లిండ్సే హొయలే సంతాప సందేశాన్ని చదివి వినిపించారు. తర్వాత దాన్ని రాజుకు అందచేశారు. సంతాప



సమావేశం అనంతరం రాజు చార్లెస్ దంపతులు ఎడిన్‌బరో నుండి రాణి ఎలిజబెత్ అంతిమయాత్రలో పాల్గనేందుకువెళ్ళారు. స్కాటిష్ రాజధానిలో సెయింట్ గిల్స్ కేథడ్రల్‌లో ప్రజల సందర్శనార్థం ఆమె భౌతిక కాయాన్ని 24గంటలు వుంచుతారు. ఆ తర్వాత ఇంగ్లండ్‌కు విమానంలో తీసుకువస్తారు. 14వ తేదీన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌కు తీసుకువెళతారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ దారుణం

విశాఖపట్నం : దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ, లక్షల మందికి ఉపాధి కల్పించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరించాలనుకోవడం దారుణమని విశాఖ జివిఎంసి 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 578వ రోజుకు చేరుకున్నాయి. 300 మందితో తుంగ్లాం నుంచి స్కూటర్ ర్యాలీగా వచ్చిన గోవిందరెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షలో పాల్గొన్నారు. అప్పటికే దీక్షల్లో కూర్చున్న స్టీల్ ఆర్ఎంహెచ్‌పి, ఎసిఎస్, హెచ్ఆర్ విభాగాల కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. విశాఖ అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం స్టీల్‌ప్లాంటేనన్నారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామనే ప్రకటన వెలువడే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కర్మాగారాన్ని పరిరక్షించుకోవడం కోసం ఎలాంటి త్యాగాలకైనా కార్మికులు, ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. దీక్షల్లో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, ఎం. రాజశేఖర్, కెఎస్ఎన్.రావు, ఎన్.రామారావు, జె.రామకృష్ణ, వరసాల శ్రీనివాసరావు, వై.మస్తానప్ప, డిసిహెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# విభజించి పాలిస్తున్న జగన్: అచ్చెన్నాయుడు



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విభజించి పాలిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. బ్రిటీష్ వారి తర్వాత మళ్లీ ఆ బాటలో జగన్ పయనిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల మధ్య ప్రాంతాలు, కులాల వారీ చిచ్చుపెట్టడం మానుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడేళ్లలో తమ ప్రాంతానికి చేసిందేముందనే చర్చ ఉత్తరాంధ్ర ప్రజల్లో జరుగుతుందన్నారు. దీనిపై జగన్‌ను ఆ ప్రాంత మంత్రులు ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర చేస్తున్న రైతులకు అండగా నిలిచి వారికి స్వాగతం పలుకుదామని కోరారు. రాజధానిని కాపాడుకుని, రాష్ట్రాన్ని రక్షించుకుందామనే లక్ష్యంతో మొదలైన అమరావతి ఉద్యమం మహోద్యమమై వైసిపి విద్వేష పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఓర్పు, సహనంతో వెయ్యి రోజులుగా పోరాటం కొనసాగిస్తున్న అమరావతి రైతులు, యువత, మహిళలకు ఉద్యమాభినందనాలు తెలిపారు. అఖిలపక్షాల అండతో అన్ని ప్రాంతాల ప్రజల సహకారంతో ఆరంభించిన మహా పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు.

# పవన్ కల్యాణ్‌తో వైసీపీ నేత భేటీ..

కోనసీమ జిల్లా : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు జనసేన అధినేతతో భేటీ అయ్యారు. త్వరలో ఆయన వైసీపీని వీడి జనసేనలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాపాక వరప్రసాద్ ప్రస్తుతం జగన్ పార్టీలో కీలక నేతగా ఎదగడంతో.. ఈ నాయకుడు జనసేనలో చేరడం ఖాయమని తెలుస్తున్నది.కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌తో భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఆయన జనసేనలో చేరబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రాజోలు నుంచి జనసేన టికెట్‌పై గెలిచిన రాపాక వరప్రసాద్ వైసీపీ మద్దతుదారుగా నిలిచి ప్రస్తుతం కీలకనేతగా ఎదిగారు. దాంతో ఇక్కడ వైసీపీ సీనియర్ నేత బొంతు రాజేశ్వరరావుకు వైసీపీ టికెట్ దక్కడం ఇబ్బందికరంగా మారింది. దాంతో ఆయన జనసేన వైపు తన దృష్టిని మరల్చినట్లుగా చెప్తున్నారు.వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు 2014, 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో కేవలం 700 ఓట్లతోనే ఓడిపోయారు. ఆయన కొద్దిరోజులు వైసీపీ ఇన్‌ఛార్జిగా కూడా వ్యవహరించారు. రాజేశ్వరరావు సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనను పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ సలహాదారుగా నియమించింది. ప్రస్తుతం ఎలాంటి బాధ్యతలు, పదవులు లేకుండా ఉన్నారు. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీ అధినాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఆయన జనసేనలో చేరేందుకే పవన్ కల్యాణ్‌ను కలిశారని నియోజకవర్గంలో టాక్ వినిపిస్తుంది.





# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి

**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్పందన కార్యక్రమం బేషుగ్గా ఉంది: కేంద్ర సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ అధికారులతో సమీక్ష**



మచిలీపట్నం :12 సెప్టెంబర్ ప్రజాపాలన :జిల్లాలో అమలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పేదలబ్ధిదారులకు త్వరితగతంగా ప్రయోజనాలు అందేలా చూడాలని కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ అధికారులను కోరారు.సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన మీటింగ్ హాల్లో అధికారులతో కేంద్రప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతిపై ఆమె సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీపి.జాషువా, జాయింట్ కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ మాట్లాడుతూ మత్స్యశాఖలోప్రగతి బాగానే ఉన్నప్పటికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో కొంతమేరకు వెనుకబడినట్లు గుర్తించామన్నారు. ఆక్వా రైతుల కోసం మత్స్యశాఖ అమలు చేన్తున్నపథకాలపై లబ్ధిదారులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. లేకపోతే చాలా పనులు నిలిచిపోయేప్రమాదం కూడా ఉందని ఆమె హెచ్చరించారు. కృష్ణాజిల్లాలో మత్స్యకార్మికుల అభివృద్ధి, ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 123 కోట్ల రూపాయలతో వైద్య సేవలఅభివృద్ధి కోసం కేటాయించామన్నారు. దీనితో పాటు ఎమర్జెన్సీ కోవిడ్ రిలీఫ్ ప్యాకేజ్-1 మరియు 2పథకాల ద్వారా జిల్లాకు సుమారు 79 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.అయితే ఈ నిధుల వినియోగంలో పురోగతి నెమ్మదించిందని, స్పీడు పెంచాలని అధికారులను కోరారు.ఆయుష్ మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు వైద్యం అందించుటకు జిల్లాలో 78 ప్రభుత్వ, ప్రైవేట్ఆసుపత్రులను గుర్తించి వాటి అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్నారు. రోగులకు ఆరోగ్య భీమాపథకం కింద 5 లక్షల సాయలు వరకు భీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద జిల్లాలో 84 వేల 614 గృహాల నిర్మాణానికి(అర్బన్ లో 27,830, రూరల్లో 56,784) కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అందులోకేవలం 5 వేల గృహాల నిర్మాణం మాత్రమే పూర్తయ్యిందన్నారు. మిగిలిన గృహాలన్ని వేగంగాపూర్తి చేయమని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టిడ్కో గృహాలు 8,912 మంది పేదలకు గృహాలు మంజూరు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. వచ్చే డిసెంబర్ నాటికి గృహాలు లబ్దిదారులకు కేటాయించడం జరుగుతుందని అధికారులు నివేదించారు. టిడ్కో గృహ సముదాయాలకు అప్రోచ్‌రోడ్లు, అంతర్గత రోడ్లు, తాగునీటి కల్పన, విద్యుత్, మురికినీటి శుద్ధి కర్మాగారం వంటి మౌలికసదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు నివేదించారు.జలజీవన్ మిషన్ ద్వారా 9.76 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 1.86 లక్షల కుటుంబాలకుమంచినీటి సౌక కల్పి న్నారు. కేంద్రత్వం పేద ప్రజల అవసరాల కోసం నిధులుఇన్తుందని, ఇంకా ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉందని ఆమె చెప్పారు. జిల్లాలో చేపట్టాల్సిన పథకాల పైకొత్త ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు నిధులు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉంటుందని వాటిని ఉపయోగించుకొనేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడు తూ మచిలీపట్నం ఆనుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉ న్నామన్నారు. పేదలకు సేవలందించేందుకు ఎల్లవేళల్లో ముందుంటామని ఆమె చెప్పారు. మెడికల్ కళాశాల నిర్మాణాలు పరిశీలించిన కేంద్ర మంత్రిః అనంతరం కేంద్ర మంత్రి మచిలీపట్నంలో మెడికల్ కళాశాల నిర్మాణాలు పరిశీలించారు.మెడికల్ కళాశాల నిర్మాణాలు పురోగతిపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రికివివరించారు. రూ.550 కోట్ల ప్రాజెక్ట్ వ్యయంతో మెడికల్ కళాశాల నిర్మాణానికి చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఇందులో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్నదని చెప్పారు.వచ్చే సంవత్సరం ఆఖరి నాటికి మెడికల్ కళాశాల భవనాల నిర్మాణం పూర్తిచేస్తామని అధికారులుమంత్రికి నివేదించారు. వచ్చే సంవత్సరం నుంచి 150 మంది మెడికల్ విద్యార్థులకు అడ్మిషన్లుఇచ్చేందుకు మెడికల్ కళాశాలను సిద్ధం చేస్తున్నట్లు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బోధన ఆసుపత్రిగామార్పులు చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులతో మంత్రి కొద్ది సేపు ముచ్చటించారు. వారిసమస్యలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్ వినోద్ కుమార్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎపీఎస్ఎంఐడిసి సిఇ శ్రీనివాసులు, ఎస్ఇ అంకమ్మ చౌదరి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్కుమార్, డిఎంఎ సూపరింటెండెంట్ డా.జి.వర ప్రసాద్ డిఎంఅండ్ హెచ్ డా. గీతా బాయి, డిసీఎహెచ్ఎన్ డా. ఇందిరాదేవి పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వచ్చినా ప్రోటోకాల్ పాటించని అధికారులు..

మచిలీపట్నం :12 సెప్టెంబర్ ప్రజాపాలన :మచిలీపట్నం సోమవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కేంద్ర సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ రెండు రోజులు కృష్ణాజిల్లా పర్యటన నిమిత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ పనులు పరిశీలించుటకు మచిలీపట్టణం వచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రత్యక్షంగా కేంద్రమంత్రి హాజరయ్యారు ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రిని కలవడానికి వచ్చిన కృష్ణా జిల్లా జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక కు చెదు అనుభవం ఎదురయింది. వేదిక పై ఉప్పల హారిక కు చోటు లేకపోవడంతో అక్కడే ఉన్న అధికారులు ఏమి పట్టించుకోకపోవడంతో అసహనం చెంది అక్కడి నుండి వెనుదిరిగి వెళ్లిపోయారు. కృష్ణాజిల్లా క్యాబినెట్ హోదా కలిగిన జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక కు ప్రోటోకాల్ పాటించాక పోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది. జిల్లా స్థాయి నేత అధికార పార్టీ ప్రజా నేత అయిన ఉప్పల హారిక కు తగిన ప్రాధాన్యత లేకపోవడం ఏమిటంటూ వైయస్సార్ సిపి కార్యకర్తలు జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక అభిమానులు మండిపడుతున్నారు.

## రు.61వేలకు గణేషుని లడ్డు..

**కొత్తపేట శ్రీనివాసపురంలో ఘనంగా గణపతి నవరాత్రోత్సవ వేడుకలు**



వేటపాలెం, సెప్టెంబర్ 12, ప్రజాపాలన : వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలోని, శ్రీనివాసపురం సీతారామ మందిరం వద్ద, గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. గణపతి నవరాత్రోత్సవ కమిటీ 34 వ వార్షికోత్సవం సందర్భంగా, ప్రతిరోజూ వినూత్నంగా విఘ్నేశ్వరుని అలంకరిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించి, హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంచి పెడుతున్నారు. విఘ్నేశ్వరుని లడ్డు వేలం పాట పాడగా, అత్యంత భక్తి శ్రద్ధలతో వేలం పాట పాడి, కటకం ఉదయ్ కిరణ్, శ్రీ లక్ష్మీ దంపతులు, రు.61వేలకు దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు కౌతరపు జనార్ధన రావు పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరుగుతున్న ఆయా పూజా కార్య క్రమాలు జరుగుతున్నాయి. లడ్డు వేలం పాట కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కౌతరపు జనార్ధనరావు తో పాటు, గోగినేని శివనాగే శ్వరరావు, కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేలంపాటలో లడ్డు దక్కించుకున్న కటకం ఉదయ్ కిరణ్, శ్రీలక్ష్మీ దంప తులు, లడ్డును మేళ తాళాలతో ఊరేగింపుగా, తమ ఇంటికి తీసుకుని వెళ్లారు.

## సంక్షేమ పథకాలకు,మరో పేరే వైసీపీ ప్రభుత్వం: ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



చీరాల, సెప్టెంబర్ 12, ప్రజాపాలన : వైయస్సార్ కళ్యాణ మస్తు, వైయస్సార్ షాదీ తోఫా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించడం పట్ల, చీరాల వైసీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, గడియార స్తంభం సెంటర్ లోని డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. తదుపరి ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ముఖ్యమంత్రి జగన్ కు, ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి నియోజకవ ర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొని గల జైసన్ బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తదితరులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు, యస్సీ, యస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు, వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహ సందర్భంగా, వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా ఇస్తామని ప్రకటించ టం హర్షనీయమన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా కూడా, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని వాగ్దానాలను నెరవేర్చేందుకు, సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు, ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఒక్కరికి అందేందుకు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసీపీ చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు శ్రద్ధ చూపుతున్న తీరు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడాలి నాని పై, పర్చూరు పిఎస్‌లో టిడిపి నేతల ఫిర్యాదు



పర్చూరు, సెప్టెంబర్ 12, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు, యన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన, వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని పై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో సోమవారం పర్చూరు లో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పర్చూరు పిఎస్ లో ఫిర్యాదు చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి మానవహారం చేపట్టారు. అనంతరం పర్చూరు పోలీస్ స్టేషన్లో, నానిపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పర్చూరు ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్వాన స్థితికి చేరిన ప్రధాన రహదారి.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



గోకవరం సెప్టెంబర్ 12 ప్రజాపాలన: మండల కేంద్రమైన గోకవరంలో ప్రధాన రహదారిగా పిలవబడే దేవి చౌక్ సెంటర్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు గల తారు రోడ్డు పలుచోట్ల పెద్ద పెద్ద గోతులు పడడంతో ఈ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం కాలం నుండి ఈ రహదారిపై పలుచోట్ల గోతులు పడినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు ఈ రహదారికి మరమ్మతులు చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఈ రహదారిపై ప్రయాణించే కెప్రయాణికులు గోతులలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. గోకవరంలో అతి రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రతిరోజు మోటార్ సైకిళ్లు, ఆటోలు,వ్యాన్లు,బస్సులు, లారీలు వందల సంఖ్యలో అనునిత్యము తిరుగుతూ ఉంటాయి.బస్ కాంప్లెక్స్ కు బస్సులను చేరుకోవడం కోసం వేగంగా వెళుతున్న వాహన దారులు ఈ గోతుల్లో పడి తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారు.కొద్దికాలం క్రిందట కాకినాడ నుండి గోకవరం వరకు నూతన రహదారి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నప్పటికీ,ఆ పనులు నేటి వరకు కూడా పూర్తి కాలేదు.ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, శిధిలావస్థకు చేరిన ఈ రహదారిని మెరుగుపరచడానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గోకవరం గ్రామస్తులు స్థానిక ఎంపీ వంగ గీతా విశ్వనాధ్,స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మరియు స్థానిక ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,జెడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్ లకు ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## బనవనూరుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తా : మంత్రి జయరాం



ప్రజాపాలన :ఆస్పరి మండల పరిధిలోని బనవనూరు గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తానని, గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తానని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం బనవనూరు గ్రామంలో గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గుమ్మనూరు జయరాం, వైఎస్ఆర్సిపీ ఆలూరు తాలుక ఇన్ చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలను మన వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ గ్రామానికి ప్రభుత్వం 5 కోట్ల 42 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, రోడ్లు లేవు అంటే రూ.60 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్పీటీసీ దొరబాబు, బనవనూరు సర్పంచ్ పెద్ద రెడ్డి, సింగిల్విండో చైర్మన్ గోవర్ధన్, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ పెద్దయ్య, ఆలూరు మండల కన్వీనర్ వీరేష్, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**




చీరాల, సెప్టెంబర్ 12, ప్రజాపాలన : రైతుల సంక్షేమవే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని, ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్య కరమైన పంట పొంద వచ్చుని, వ్యవసాయ సలహా మండలి (ఆర్ బి కే) చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం బుర్రవారిపాలెం పంచాయతీ పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలను, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధి కారిణి అనూషతో కలిసి, చైర్మన్ రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లాఅధికారిణి అనూష, ఆర్ బి కె చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి ప్రకృతి వ్యవసాయ విధానంలో సాధ్యమని వివరించారు. సేంద్రియ ఎరువుల తో, ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా,పోషకాహారాలతో కూడిన ఆరోగ్యకరమైన పంట పొందవచ్చని తెలియజేశారు. పచ్చిమిర్చి, ఆకుకూర ల తోటలను పరిశీలించి, ద్రావణాలను చల్లే విధానాన్ని వాడే విధానాన్ని తెలియజేశారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి నియోజక వర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, సాగునీరు సక్రమంగా అందించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రైతుల శ్రేయస్సు కోరి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అన్నీ అందేలా వారు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారిణి అనూష, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి లతోపాటు, ప్రకృతి వ్యవసాయ మండల అధికారిణి మంజుల, ఐ సి ఆర్ పి వాలం టీర్లు, సభ్యులు గవిని యానాదిరావు, బోయిన స్వాములు, ఆర్ బి కే అధికారిణి గీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల శివరాం అధ్వర్యంలో 8వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి :డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో సత్తెనపల్లి యన్,టి,ఆర్ భవన్ వద్ద డాక్టర్ కోడెల శివరాం గారు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 8 వ రోజు కూడా కొనసాగించారు. అన్న యన్,టి,ఆర్ ఆశయసాధన కోసం, నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కోసం ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తో వరుసగా 8 వ రోజు అన్న క్యాంటీన్ లో కోడెల శివరాం గారు ఉచితభోజనాలు వేర్పాటు చేశారు, పేద ప్రజల జీవితాలతో వారి ఆకలితో చెలగాటం ఆడుతున్నా జగన్ రెడ్డి ప్రభుత్వం పనితీరును అసహ్యించు కుంటున్న పేద ప్రజలందరూ ఉచిత బోజనాలు చేసి తమ ఆనందాన్ని, హర్షన్ని వ్యక్తం చేసి ఉచితంగా రుచిగా, శుచిగా పేదల ఆకలి తీరుస్తున్న కోడెల శివరాం గారు చల్లగా ఉండాలని ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు గరికపాటి దేవేంద్రరావు, రాంబో బుడే, కొల్లు రామ మల్లేశ్వరరావు, ముల్పూరి వెంకటేశ్వర్లు, షేక్ చిన అబ్దుల్లా, బండారు నాగరాజు, షేక్ మీరా హుసేన్, గాలి ఆంజనేయులు, సయ్యద్ కిరోసిన్ సైదా, కమలాకర్, గణపవరం కోటి, షేక్ మౌలాలి, పడవల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల మహాపాదయాత్రకు సంఘీభావం తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ సెప్టెంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధి అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మద్దతు ప్రకటిస్తూ వారి యాత్రకు సంఘీభావం తెలియజేశారు సోమవారం అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్ర 2.0 కు పెనుమాక వద్ద రైతులను కలిసి వారి యాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅమరావతిపై అధికార పార్టీ పెద్దలు చే స్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, రాజధాని ఆ వశ్యకతను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు అమరా వతి ప్రాంత రైతులు మహా పాదయాత్ర 2.0కు శ్రీకారం చుట్టారన్నారుఅమాయకులైన వారిపై రాష్ట్ర ప్రభు త్వం తప్పుడు కేసులు పెట్టి సామాన్య ప్రజానీకాన్ని భ యభ్రాంతులకు గురి చేయాలని చూశారన్నారుఅమ రావతి ఉద్యమం మహోన్నత రూపం దాల్చి రాష్ట్ర ప్ర భుత్వ మొండి వైఖరిని ఎండగట్టి ఒకే రాష్ట్రం ఒకే రా జధాని సాధించేవరకు ఈ ఉద్యమం ఆగదని అన్నారు.

## గత 62 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట సెప్టెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 62 రోజులుగా అన్నా క్యాంటీ న్ ని తెదేపా కార్యకర్తలు ప్రజలు కొనసాగిస్తున్నారు అదే క్రమంలో సోమవారం కూడా అన్నా క్యాంటీన్ నిర్వహించి పలువురి అన్నార్తులకు ఆకలి తీర్చారు. సోమవారం తెలుగుదేశం జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కా ర్యక్రమాన్ని శ్రీరాం సాయి, శ్రీరాం చినబాబు, మేక వేంక టేశ్వర్లు పెనుగొండ సతీష్, శివ, కెలీ నాగేశ్వరరావు, కర్ల జోజి, గుంజ ఏడుకొండలు, పోద్దుటురి నాగేశవరరావు,వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) షరీఫ్, అక్బర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం



భీమవరం, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధిదారులకు వచ్చిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదుగురు లబ్ధిదారులకు రూ 2 లక్షల 28 వేలు మంజూరయ్యాయని ఆచెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పేరిట మధ్యతరగతి, పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ సౌకర్యాన్ని మనరాష్ట్రంతో పాటుగా పలు ఇతర రాష్ట్రాలలి ఎంపికచేసిన కార్పొరేట్ ఆసుపత్రిలలో కూడా ప్రజలు వినియోగించుకోవచ్చని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరుచేసి వారికి కూడా వైద్యాన్ని అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తుందని శాసనసభ్యులు తెలిపారు.

## ఓపెన్ టెన్త్ - ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్ర దేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధర్యంలో (దూర విద్యా విధానం) ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ అడ్మి షన్స్ ను ప్రారంభిస్తున్న సందర్భంగా బ్రోచర్ ను శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సో మవారం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా విధానంలో సమగ్ర మార్పులు తీసుకోవచ్చి , ప్రతి ఒక్కరూ ఉచితంగా ఉ న్నత ప్రమాణాలతో కూడిన మెరుగైన విద్యను అభ్య సించేలా ప్రభుత్వ విద్యా విధానాన్ని అమలు చేస్తు న్నారని , విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎటువం టి ఇబ్బందులు కలవకుండా సంక్షేమ పథకాలుఅమ లు చేస్తూ - ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే లా కూడా నాడు- నేడు కార్యక్రమాన్ని అమలు చేస్తు న్నారని తెలిపారు , అదేవిధంగా చదువు పట్ల ఆసక్తి కలిగి పలు కారణాలవల్ల చదువుకు దూరమైన వాళ్ల కు ఉపయోగపడే విధంగా దూరవిద్య విధానాన్ని కూ డా అమలు చేస్తున్నట్లు తెలిపారు , జిల్లా పరిషత్ పా ఠశాలలో ఓపెన్ పదవ తరగతి ఇంటర్మీడియట్ కోర్సు లను ప్రారంభిస్తున్నామని , ముఖ్యంగా మహిళలు ప లు వృత్తి వ్యాపారాలలో ఉన్నవారు ,ఉద్యోగులు , వి విధ సంఘ సభ్యులు సామాజికంగా - ఆర్థికంగా వెను కబడినవారు సెలవు దినాల్లో ఏర్పాటు చేసే ఈ తరగ తులకు హాజరై తమ విద్యను కొనసాగించాలని సూ చించారు , చదువును కొనసాగించడం వల్ల బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారుఈ కార్య క్రమంలో ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మం గునూరు కొండారెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు నాయక్ , దూర విద్యా విధానం డైరెక్టర్ , పార్టీ కోర్ కమిటీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ , ప్రభు త్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాం బశివరావుసొసైటీ చైర్మన్ పాములపాటి రమేష్, మం డల పార్టీ అధ్యక్షులు శివ నాగేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు

## జగనన్న కాలనీ లబ్ధిదారుడి నూతన గృహప్రవేశ కా ర్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 13 ప్రజాపాలన పరిగనిది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినపేదవాడి సొంత ఇంటి కల సాకారం చేసే దిశగా అడుగులు పడుతు న్నాయి అదే క్రమంలో మండలంలోని అంబారుపేట గ్రామంలో జగనన్న కాలనీ లో నూతనంగా ఇల్లు ని ర్మించుకునే లబ్దిదారుడి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్క డా లేని విధంగా కొన్ని లక్షల మంది పేద వాళ్లకు ఆ యా గ్రామాల్లోనే ఉచితంగా ఇళ్ల స్థలాలు - పట్టాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డికే దక్కిందన్నారు ,ఉచితంగా ఇళ్ల స్థలాలు అందజేయడమే కాకుండా లబ్ధిదారులు ఆ యా స్థలా లలో ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం తరపున సహాయం అందేలా చర్యలు తీసుకొని వేగవంతంగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యే విధంగా అధికార యంత్రాంగం లబ్ధిదారులకు సహాయ సహకారాలు అంది స్తూఅన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు , సొం త ఇల్లు లేని పేద వాళ్ళు ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నార ని ,పేద వాళ్ళ సొంత ఇంటి కలను సాకారం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఈ కార్యక్ర మంలో అగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మం గునూరు కొండారెడ్డి ,గ్రామ సర్పంచ్ ఐలపోగు రమాదే వి,ఎంపీపీ సుందరమ్మ ,వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య ,మండల పార్టీ అధ్యక్షులు శివ నాగేశ్వరరావు ,హౌ సింగ్ అధికారులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు .

## ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష



భీమవరం, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎగువనుండి యనమదుర్రు డ్రైనుకు వరదనీరు వస్తున్న పరిస్థితులలో గట్లను పరిశీలించాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యనమదుర్రు డ్రైనుకు ఒకటవ ప్రమాద హెచ్చరికను జారీచేయగా నీటిమట్టం క్రమేపి తగ్గుతుందని కాబట్టి భయాందోళన పడనవసరంలేదని ఆయన అన్నారు. అయినప్పటికీ గట్టు ఎక్కడైనా బలహీనంగా ఉంటే ఆ ప్రదేశంలో గట్టును పటిష్టంచేసే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. యనమదుర్రు డ్రైనుకు ఉన్న ఇన్ లెట్లు, అవుట్లెట్లను కూడా పరిశీలించాలని శాసనసభ్యులు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్, ఏఈ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## కృష్ణంరాజుకు మాధవనాయుడు నివాళి



నరసాపురం, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ కేంద్ర మంత్రి, ప్రముఖ సినీ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు ఆదివారం తెల్లారుజామున మృతి చెందిన నేపథ్యంలో సోమవారం హైదరాబాదులోని కృష్ణంరాజు నివాసంలో నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు మాజీమంత్రి పితాని సత్యనారాయణతో కలసి తన రాజకీయ మార్గదర్శి, గురువయిన కృష్ణంరాజు భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆకలేస్తే తప్పనిసరిగా తినాల్సిందే! కానీ..!



ఆకలేస్తే తప్పనిసరిగా తినాల్సిందే! కానీ పోషకాల ఆధారంగా, పదార్థాలను పరిమితి మేరకు తినడం అలవాటు చేసుకోవాలి. అన్ని రకాల పోషకాలు అందే భిన్నమైన పదార్థాలకు ఆహారంలో చోటు కల్పించాలి. ఇలాంటి స్మార్ట్ ఈటింగ్ అలవాటు చేసుకుంటే, వయసు పైబడుతున్నా రుగ్మతలు దరి చేరకుండా ఉంటాయి. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ప్రొటీన్, డైరీ... వీటిని ప్రతి రోజూ తినాలి లేదా తాగాలి. ఆరోగ్యంగా ఉండడం కోసం వీటిలో 'వెరైటీ'ని అనుసరించాలి. అలాగే లీన్ ప్రొటీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అధిక క్యాలరీలు, అదనపు చక్కెరలు, సోడియం, శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉండే పదార్థాలను మానేయాలి. బదులుగా తాజా పండ్లు, కూరగాయలు ఎంచుకోవాలి. బంగాళాదుంప చిప్స్ లాంటి అధిక క్యాలరీలుండే పదార్థాలకు బదులుగా పోషకాలతో నిండిన క్యారెట్లు, మొలకలు తినొచ్చు. బనానా బిస్కెట్స్ లాంటి పండ్ల ఉత్పత్తులకు బదులుగా తాజా పండ్ల ముక్కలకు పెరుగు జోడించి తింటే పోషకాలతో పాటు అదనపు ప్రొటీన్ కూడా దక్కుతుంది. కూల్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా పండ్లు, కీరా ముక్కలు కలిపిన నీళ్లు తాగాలి. పదార్థాల విషయంలో వెరైటీ అనే సూత్రాన్ని పాటించాలి. కొన్ని కూరగాయలు, పండ్లు, కొన్ని పప్పుదినుసులు, కొన్ని నట్స్‌కే పరిమితం కాకుండా, అన్ని రకాల పండ్లు, కూరగాయలు తింటూ ఉండాలి.


### మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్లుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai Bheem Jai bharath

ఈ దిగువ తెలిపిన పార్స్ సభ్యులకు ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE |
|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta |
| 15 | Ratna Raju | Reporter | Nandigama |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur |
| 19 | P.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu |
| 23 | Jakkala Krupa kumar | Presidnent of Minority section | Prodduturu |
| 24 | Kamalapuram Kiran | President of Ex.Service Man section | Jammalamadugu |
| 25 | Kommalapati Anjaneyulu | President of Building Construction Union | Kamalapuram |
| 26 | Gollapalli bhaskar | President of Education Vibhagamu | Kadapa Dist |
| 27 | Suneetha | President of Women's Vibhagamu | Pileru |
| 28 | Gangadhar rao Nukasani | PARS | Ongole |
| 29 | Nagendra Nayak | State Secretary of Engineering Vibhagamu | Kadapa |
| 30 | Bima Mahesh | Reporter | Amalapuram |
| 31 | Sri Savarala Ganesh | President of the Unorganized Labor Union | Division Chodavaram |
| 32 | P.Siddartha Ambedkar | Coordinating committee of Youth Associastions | Malkapuram |
| 33 | Ravada Satyanarayana | President of Unorganized sector workers union, | Nathavaram |
| 34 | D.Siva | Blood donors vibhagamu working President | Thagarapuvalasa |
| 35 | Sri Uppina Valasa Rao | President of youth organization | Srihari puram |
| 36 | Ghanta Rajkumar | Narasapur Parla ment NGO విభాగపు అధ్యక్షుడు | Bhimavaram |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111
(Prajapalana Telugu Daily)

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 13, సెప్టెంబరు 2022

# అభివృద్ధికే పట్టం గట్టాలె

రాజకీయాల్లో నిన్నటి మాట రేపుండదు. కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం ఏ కలలుగన్నారో ఆ కలలను ఒక్కొక్కటిగా నిజం చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రచురించిన 'కోటి రతనాల వీణకు ప్రగతి రాగాలు' పుస్తకాన్ని ఇటీవల మరొక్కసారి చదివాను. తెలంగాణ అవతరణ తర్వాత 2014లో జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశంలో ప్రజల ఆశలు, ఆశయాలు, చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమం గురించి కేసీఆర్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. నాడు కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన ప్రతి మాట నేడు నిజం అవుతున్నది.త్యేక రాష్ట్ర ఏర్పాటే తెలంగాణ సమాజానికి గొప్ప విజ యం. ఇక్కడివారికి వందశాతం ఉద్యోగాలు దక్కుతాయని సీఎం కేసీఆర్ అన్నారు. ఇటీవల ప్రకటించిన ఉద్యోగాల్లో 95 శాతం తెలంగాణ వారికే దక్కిన మాట నిజం. తెలంగాణకు లభించాల్సిన నీటి వాటాను, ప్రాజెక్టుల నిర్మాణంతో గరిష్ఠంగా ఉపయోగించుకుంటున్నది. ఒకప్పుడు బీడు పడిన నేలలు నేడు పచ్చదనంతో అలరారుతున్నాయి. నాడు తెలంగాణలో అన్ని చెరువులు, కుంటలు, సాగునీటి ప్రాజెక్టుల నీళ్లతో కలిపి 15 లక్షల ఎకరాలకు నీళ్లందితే గొప్ప. నేడు కోటి పైచిలుకు ఎకరాలకు సాగునీరందుతున్నది.విద్యుచ్ఛక్తి విషయంలో కూడా విప్లవాత్మక మార్పులు వచ్చాయి. గతంలో కరెంటు ఎప్పుడుంటదో తెలియని స్థితి. విద్యుత్ కష్టాలే తెలంగాణ రైతాంగం ప్రాణాలు తీసిన దుస్థితి. రాష్ట్ర అవతరణ తర్వాత రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించటం విప్లవాత్మకం. ఇక పరిపాలనా సౌలభ్యం కోసం నాటి పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలు చేయడం అభినందనీయం. కొత్త జిల్లాలు నూతన కలెక్టరేట్ భవనాలతో అలరారుతున్నాయి. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 125 గజాల స్థలంలో రెండు పడక గదుల ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇస్తున్నది. వితంతువులు, అనాథలకు ఇస్తున్న పింఛన్లను పెంచింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు పేదలకు ఆసరాగా నిలిచేవే. నల్గొండ జిల్లాకు శాపంగా ఉన్న ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం, రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్య తీర్చటం కోసం 2016లో మిషన్ భగీరథకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిం ది. ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నది. దీంతో తరతరాల నల్గొండ ఫ్లోరోసిస్ సమస్య కనుమరుగైపోయింది.దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ పథకం. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు గ్రాంటుగా అందిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వం. త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రంలో అమరుల కుటుంబాలను సగౌరవంగా ఆదరించి ఆదుకోవటం ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించింది. నాటి ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని అనారోగ్యానికి గురైనవారికి దవాఖాన ఖర్చులు భరించి నెలవారీగా పింఛన్ మంజూరు చేసింది. ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు ఉద్యోగాలిచ్చి గౌరవించింది. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా పారిశ్రామిక అభివృద్ధి కోసం, ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీఎస్-ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అన్నిరకాల ప్రోత్సాహకాలు అందిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నది.తెలంగాణ రాష్ట్రం సంస్కారవంతమైన మానవీయ సమాజం. తరతరాల ఘనమైన సంస్కృతితో ఈ రాష్ట్రాన్ని మరింత మానవీయ సమాజంగా తీర్చిదిద్దటం కోసం కళా సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారు. సీమాంధ్ర వలస పాలనలో వివక్షకూ, అవహేళనకు గురైన బతుకమ్మ, బోనాల పండుగలను ఘనంగా నిర్వహించటం రాష్ట్ర ప్రభుత్వం సామాజిక బాధ్యతగా స్వీకరించడమే ఇందుకు ఉదాహరణ. కేవలం ఎనిమిదేండ్లలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని చూసి ఓర్వలేక అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ఏర్పడిన నాలుగున్నరేండ్లకే 2018లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్‌ను దెబ్బతీయటానికి మహా కూటమి పేరుతో ప్రయత్నాలు జరిగాయి. కానీ, వారి పప్పులు ఉడకలేదు. నేడు మరోసారి అలాంటి కుట్రలు మొదలయ్యాయి. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 'తెలంగాణ ప్రజల స్వీయపాలన'ను అంతం చేయటానికి కుయుక్తులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని విద్వేష రాజకీయ శక్తులు తెర మీదకు వచ్చాయి. శాంతికి, సహజీవనానికి మారుపేరైన తెలంగాణలో మత చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. మన రాష్ట్రం కాదు.. మన యాస, భాష కూడా తెలువనివారు ఢిల్లీ నుంచి ఇక్కడికి దిగుమతి అయ్యి 'ప్రజా ప్రస్థానయాత్ర'ల పేరుతో రాష్ట్రంలో కలియ తిరుగుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారు. వీరి లక్ష్యం కేసీఆర్ అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనను తెలంగాణకు దూరం చేయాలనేదే. ప్రజలు అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓటు వేసే రోజులివి. ప్రస్తుతం ఉన్న పథకాలకు, మరిన్ని ఎక్కువ ఇస్తామని చెప్పడం కాకుండా, ఉద్వేగాలను రెచ్చగొట్టే పనులను కొన్ని రాజకీయపార్టీలు చేస్తున్నాయి.60 ఏండ్ల పాటు కుంగి కునారిల్లిన తెలంగాణ ఇప్పుడిపుడే కోలుకుంటున్నది. అనేక పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సామజిక న్యాయం అందుతున్నది. ఈ దశలో ప్రజలు నాటి తెలంగాణను నేటి తెలంగాణ ను పరిశీలించాలి. తమకు అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించే పార్టీకే పట్టం గట్టాలి. ప్రజ ల మధ్య చిచ్చు రేపే పార్టీలకు స్థానం లేదని చాటిచెప్పాలి.శాంతికి, సహజీవనానికి మారు పేరైన తెలంగాణలో మత చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. మన రాష్ట్రం కాదు.. మన యాస, భాష కూడా తెలువనివారు ఢిల్లీ నుంచి ఇక్కడికి దిగుమతి అయ్యి 'ప్రజా ప్రస్థానయాత్ర'ల పేరుతో రాష్ట్రంలో కలియ తిరుగుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారు.

# రాజధాని సంక్షోభం, రాజకీయ క్రీడలో సర్కారు



అమరావతిలో రాజధాని నిర్మాణాన్ని యథాప్రకారం కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు మాసాలు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు అఫిడవిట్లు దాఖలు చేయాలని కూడా కోర్టు ఆదేశించింది. దీనిపై నిరంతరం పరిశీలించడానికి వీలుగా కంటిన్యువస్ మాండమస్ కింద అనేక పిటిషన్లు అట్టిపెట్టుకుంది. తీర్పును వైసిపి మినహా అన్ని పార్టీలూ స్వాగతించాయి. తీర్పు ప్రకారం పునరుద్ధరించబడిన సిఆర్‌డిఎ జగన్ ప్రభుత్వం నిర్ణయం మేరకు అక్కడ కొన్నినిర్మాణాలు పూర్తిచేయడానికంటూ అప్పు ప్రయత్నాలు చేస్తున్నట్టు వెల్లడించింది. రోడ్లు, మౌలిక సదుపాయాల నిర్మాణం చేపడతానన్నది. మరోవైపున మూడు రాజధానుల విధానం మారలేదని కూడా చెబుతూ వస్తోంది. ఈ మధ్య కాలంలో రైతులు వేసిన పిటిషన్లు హైకోర్టు ముందుకు వచ్చినపుడు తమ దగ్గర నిధులు లేవనీ, గత మాస్టర్ ప్లాన్‌ను యథాతథంగా పూర్తిచేయడానికి ఈ వ్యవధి చాలదని కోర్టుకు చెప్పింది. తాము గత తీర్పుపై సమీక్ష కోరుతూ ఇక్కడ పిటిషన్ లేదా సుప్రీంకోర్టులో ఎన్ఎల్‌పి వేయనున్నామని తెలియజేసింది. ఈ పూర్వరంగంలోనే రైతులు తమ దీక్షలు వెయ్యి రోజులకు చేరుతున్న సందర్భంగా అమరావతి టు అరసవల్లి యాత్ర చేయడానికి పోలీసుల అనుమతి కోరగా జవాబు రాలేదు. దానిపై వారు కోర్టును అభ్యర్థించగా సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి ఒకరోజు గడువు ఇచ్చింది. సరిగ్గా ఆ రోజు రాత్రే పోలీసులు అనుమతి నిరాకరిస్తూ వారికి నోటీసులు ఇచ్చారు. దాంతో హైకోర్టు అనుమతినిస్తూ తగు భద్రతా ఏర్పాట్లు చేయవలసిందిగా పోలీసులను ఆదేశించింది.

**మరోసారి తీవ్ర వివాదం**

రాజధాని సమస్యపై మరోసారి క్రమంగా పెరుగుతూ వస్తున్న వేడి హైకోర్టు అనుమతితో పరాకాష్టకు చేరింది. ప్రజాస్వామ్యబద్ధంగా అనుమతి లభిస్తుందని ముందే తెలిసినా జీర్ణించుకోలేని ప్రభుత్వం మళ్లీ మూడు రాజధానుల పల్లవి ఎత్తుకుంది. గతంలో కంటే గట్టిగా తీవ్రంగా మంత్రులు, మాజీ మంత్రులు విశాఖను పాలనా రాజధానిగా చేసి తీరతామని ప్రకటిస్తున్నారు. ఈ తీర్పునకు ముందు రోజే రాజధానికి సంబంధించిన ఒక పుస్తకావిష్కరణ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ పార్టీల నాయకులు, జెవిసి మాట్లాడారు. మిగిలిన అంశాలు అలా వుంచి చంద్రబాబు అమరావతి రాజధాని సంకల్పం తాను ఎందుకు తీసుకున్నానో నొక్కి చెప్పారు. మహానగరం వుంటేనే అభివృద్ధి, ఉపాధి సాధ్యమని పునరుద్ఘాటించారు. తాను రాజధానితోపాటు వివిధ జిల్లాల్లో కేంద్రం ఇచ్చిన సంస్థలు ఏర్పాటు చేయించినట్టు జాబితా ఇచ్చారు. మొత్తంపైన తన ప్రణాళికలోనూ ఆచరణలోనూ లోపం లేనట్టు ఇతరుల వల్లనే ప్రతిష్టంభన వచ్చినట్టు పూర్తిగా సమర్థించుకున్నారు. శంకుస్థాపన సమయంలో ప్రధాని మోడీ మట్టి, నీరు తేవడం కూడా విశిష్టమైన విషయంగా ప్రస్తావించారు. ఆ రోజుల్లో అది తీవ్ర అపహాస్యానికి గురైన సంగతి కావాలనే మర్చిపోయారనుకోవాలి. 1951లో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు సమయంలోనూ విజయవాడ రాజధాని కావాలని ప్రయత్నించినా కావాలని అడ్డుకున్న సందర్భాన్ని గుర్తుచేశారు. అమరావతి ఒక కులానికి సంబంధించింది కాదని ఒకవైపు అంటూనే కొందరు వక్తలు ఓ కులం వల్ల సేవలు గొప్పగా లభించినట్టు వ్యాఖ్యానించారు. ఈ సభలో ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారుగానీ గత ప్రభుత్వ జాప్యం, అతిశయోక్తి ప్రచారాలు సింగపూర్ ఆశల వైఫల్యం గురించి కనీస ఆత్మ విమర్శ కనిపించలేదు. మహా నగరాలు చరిత్ర క్రమంలో ఆవిర్భవిస్తాయి. దేశంలోని అయిదు మహా నగరాలలో నాలుగింటికి సుదీర్ఘ చరిత్ర వుంది. ఇప్పటికిప్పుడు ఏర్పడలేదు. హైదరాబాద్ వుంది గనకే ఆయన సైబరాబాద్ విస్తరించారు తప్ప శూన్యం లోంచి కాదు. విజయవాడను రాజధానిగా కమ్యూనిస్టులు చెప్పినప్పుడు వారి గురించిన భయంతోనే అప్పటి పాలక వర్గాలన్నీ కలసి అడ్డుకున్నాయి. ఆ ఘట్టాన్ని అమరావతితో పోల్చి మాట్లాడ్డం వాస్తవికత కాదు. కనుక చంద్రబాబు చెప్పే దాంట్లో ఇప్పటికైనా వాస్తవికత లేదు. అప్పుడూ ఇప్పుడూ కేంద్ర బిజెపి అవకాశవాదాన్ని, అలక్ష్యాన్ని కనీసంగా మాట్లాడక పోగా వారి మాజీ అధ్యక్షుడిని పిలిచి మరీ పీట వేశారు. ఈ కారణంగానే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఈ సభలో మాట్లాడతారని ప్రకటనలో వున్నా ఆయన హాజరు కాలేదు. రాజధానిపై పలు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు, అంతకు మించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజధాని దుస్థితికి కారణమని సూటిగా విమర్శ చేశారు. హైకోర్టు తీర్పును అమలు చేసి రాజధానిని పూర్తి చేయాలన్నారు.

**ప్రభుత్వ పెడ ధోరణి, మంత్రుల ఎదురు దాడి**

ఈ తీర్పు వచ్చిన రోజున సమావేశమైన మంత్రివర్గం సిఆర్‌డిఎ చట్టానికి కొన్ని సవరణలు ప్రతిపాదించింది. రాజధానిలో భూమిలిచ్చిన రైతులకు మాత్రమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెబుతున్న నిబంధనను సవరించి ఇతర ప్రాంతాల వారికి కూడా అవకాశం వుండేలా చేస్తామన్నది. అమరావతి మెట్రో అథారిటీగా గతంలో ప్రకటించికోర్టు తీర్పుతో వెనక్కు తగ్గిన పరిస్థితి పోయి మునిసిపాలిటీ చేస్తామన్నది. దీనిపైనా పదిరోజుల్లో గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకోవాలని కార్యక్రమం ప్రకటించింది. 29 గ్రామాలలో కొన్నిటిని మినహాయించింది. రాజధానిని మునిసిపాలిటీ స్థాయికి తెచ్చారని విమర్శలు రాగా రాజధానులైన ముంబాయి, కోల్‌కతా, మద్రాసు వంటి మహా నగరాలకు కూడా కార్పొరేషన్లు వున్నాయని ఎదురుదాడి చేసింది. అంతకన్నా కీలకంగా మంత్రులు మూకుమ్మడిగా విశాఖ పాలనా రాజధానిగా మూడు రాజధానులు చేసి తీరతామని ప్రకటించారు. మొత్తం నిధులు ఒకచోటే పెడితే మిగతా ప్రాంతాలు ఏం కావాలని ఎదురు ప్రశ్నలు వేశారు. టిడిపి, వైసీపీ దూషణలు పక్కన పెడితే వికేంద్రీకరణ కోసమే ఇదంతా చేస్తున్నట్టు ప్రభుత్వం వాదించింది. ప్రభుత్వం పైన, తన కుటుంబంపైనా దాడి చేస్తున్నా మంత్రులు స్పందించడం లేదని ముఖ్యమంత్రి జగన్ మంత్రివర్గ సమావేశంలో ఆగ్రహం వెలిబుచ్చిన నేపథ్యంలో వీరు అవసరాన్ని మించి మరీ ఆవేశకావేశాలు ప్రదర్శిస్తున్నారు. గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్నట్టుగా దీన్ని రాజకీయ వివాదంగా ప్రాంతీయ ఎజెండాగా చేసే ప్రయత్నం ప్రస్ఫుటమవుతున్నాయి. అమరావతిలో నిజంగా జరిగిన నష్టం చక్కదిద్ది రాజధానిని పూర్తిచేసే బదులు వివాదాన్ని సాగదీయడమే వారి లక్ష్యంగా అర్థమవుతుంది. మూడు రాజధానులనకుండానే విశాఖలో కీలకమైన కొన్ని కార్యాలయాలు, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం పెట్టి పరిశ్రమల ఒప్పందాల కేంద్రంగా చూసుకుంటారని వచ్చిన సూచనలు వెనక్కుపోయాయి.

**అమరావతి దురవస్థ, హైకోర్టు తీర్పు**

అమరావతిలో రాజధాని నిర్మించడం కోసం శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అందుకోసం ఎపిసిఆర్‌డిఎను నెలకొల్పింది, అభివృద్ధి చేసిన ప్లాట్లు, వాణిజ్య ప్లాట్లు కేటాయించడం, కౌలు ఇవ్వడం ప్రాతిపదికగా రైతుల నుంచి 34 వేల ఎకరాలు సేకరించింది. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామనీ, పదేళ్ల నాటికి ప్రపంచ స్థాయి నాణ్యతతో దాన్ని పెంపొందిస్తామని మాట ఇచ్చింది. ఎపిసిఆర్‌డిఎ 9.14 కింద జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఎ) చేసుకుని ఆ భూమిని స్వాధీన పర్చుకుంది. కాని ఇప్పటికీ వారికి ప్లాట్లు అప్పగించడం పూర్తికాలేదు. మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణం జరగలేదనీ హైకోర్టు పేర్కొంది. మూడు రాజధానుల విధానంతో ప్రామిసరీ ఇస్టోపిల్ సూత్రం ప్రకారం సిఆర్‌డిఎ ప్రభుత్వం చేసిన వాగ్దానం భగమైంది. తన చేతిలో శాసనాధికారం వుందని ఇష్టానుసారం దుర్వినియోగం చేసి ఒప్పందం కట్టుబాటును ఉల్లంఘించకూడదు. ఈ ఏడేళ్లలో వివిధ రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల కోసం ఇంచుమించు 15 వేల కోట్లు ఖర్చు అయింది. అర్థంతరంగా వదిలివేయడంతో ఆ ప్రజాధనం వృథా అవడమే గాక భూములిచ్చిన రైతుల జీవనోపాధి దెబ్బతినిపోయింది. ఆస్తిహక్కుకు విఘాతం కలిగింది. సుక్షేత్రాలయిన వారి భూములు పడావు పడ్డాయి. అభివృద్ధి పనులులేక ఈ ప్రాంతం వెనకబడిపోయింది. రాజ్యాంగం లోని 21వ అధికరణం కింద జీవించే హక్కుతో సహా ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే. అమరావతిని శాసన రాజధానిగా పరిమితం చేసేట్టయితే భూసమీకరణ ఒప్పందం ప్రకారం ఆర్థిక లబ్ధి గాని జీవనోపాధి గాని లభించవు. ఇప్పుడు ఆ బిల్లును వెనక్కు తీసుకున్నాము గనక విచారణ అవసరం లేదని ప్రభుత్వం, సిఆర్‌డిఎ వాదిస్తున్నా భవిష్యత్తులో తెచ్చే వికేంద్రీకరణ శాసనం ఎలా వుంటుందో తెలియకుండా కేసు విచారణ ఆపలేమని హైకోర్టు స్పష్టం చేసింది. రాజధాని ఎక్కడ పెట్టాలో తాము చెప్పడంలేదని కూడా స్పష్టం చేసింది. ఎపిసిఆర్‌డిఎ చట్టం, 9.14 జిపిఎ ప్రకారం అమరావతిలో గతంలో అనుకున్న విధంగానే రాజధానిని నిర్మించాలని, ఏ కార్యాలయాన్ని ఏ విభాగాన్ని ఎక్కడికి తరలించరాదని ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఇప్పుడు మంత్రుల తాజా ప్రకటనలతో మూడు రాజధానుల సమస్య మళ్లీ ముందుకు వచ్చింది.

**గత అనుభవాలు, భవిష్యత్తు**

ముందే చెప్పినట్టు ఈ దుస్థితికి గత ప్రస్తుత ప్రభుత్వాలు, అంతకు మించి కేంద్రం బాధ్యత వహించాల్సి వుంటుంది. తెలుగుదేశం హయాంలో మొదటి జాప్యం జరిగింది. దాంతో కలిసి రాష్ట్రాన్ని పాలించిన, ఇప్పటికీ కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి మరింత అన్యాయం చేసింది. మూడు రాజధానుల ముచ్చటతో ప్రస్తుత ముఖ్యమంత్రి మొత్తం తలకిందులు చేశారు. ఫలితంగా ఎనిమిదో ఏట కూడా రాజధానిపై అస్పష్టత ఆందోళన కలిగిస్తుంది. నష్టం చేస్తుంది. ఇప్పటికైనా దాన్ని ముగించడం ప్రభుత్వాల బాధ్యత. వికేంద్రీకరణ తప్పనిసరిగా జరగాల్సిందే. ఆ పేరుతో కట్టాల్సిన రాజధాని నిలిపేయడం ఏం న్యాయం? దానిపై ఆందోళనలను అడ్డుకోవడం ఎంత అప్రజాస్వామికం? రాజధానిలో దళితులకు భూములివ్వడం బాగానే వుందిగాని ముందు కడితే కదా, మేలు జరిగేది? కట్టిన భవనాలు పూర్తిచేయకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఎవరికి ఇళ్ల స్థలాలు ఇస్తే ఏం లాభం? జగన్ ప్రభుత్వ వాదనలు, వ్యూహాలు సమర్థనకు, ఎదురుదాడికి మాత్రమే...విశాఖతో సహా ఉత్తరాంధ్రను కర్నూలులో హైకోర్టుతో సహా రాయలసీమను అభివృద్ధి చేస్తే ఎవరు కాదంటారు? వాటికోసం అమరావతి నిలిపివేయడం ఎందుకనేదే ప్రశ్న. స్వయంకృతాపరాధమైన ఈ సంక్షోభాన్ని ప్రజాస్వామికంగా పరిష్కరించకపోతే పాలక పక్షానికే నష్టం. దాన్ని ప్రాంతీయ వివాదంగా మార్చి లాభం పొందాలనుకుంటే అప్పుడు ఈ విభజిత రాష్ట్రానికి మరింత చేటు. ఇప్పటికైనా అందరితో చర్చించి వాస్తవిక రాజధాని నిర్మాణం జరిపితేనే ప్రజలు హర్షిస్తారు.

# ఇక తాడో... పేడో...



ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నిర్ణయం తీసుకుని, రాహుల్ ఆధ్వర్యంలో భారత దేశ యాత్ర చేపట్టింది. ఇంతవరకూ అధినేత రాహుల్ గాంధీ దశాబ్దమున్నర కాలంగా అప్పుడప్పుడూ మెరుపు యాత్రలు, విహార యాత్రలు చెయ్యడం తప్పించి సీరియస్ గా ప్రజలతో నడిచింది లేదు. ఇప్పుడు కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్ని స్పృశిస్తూ ఐదునెలల పాటు, 3500 కిలోమీటర్ల పాదయాత్రకు బయలుదేరడం అభినందనీయం. తద్వారా ప్రజల సమస్యలేమిటో ప్రత్యక్షంగా చూడడం అన్న ప్రాథమిక బాధ్యత నెరవేరుతుంది. వాటిపై ఒక రాజకీయ పార్టీగా ఎలా స్పందించాలి, తాము చూపించే పరిష్కార మార్గాలేమిటి అన్నవి ఎంచుకోవడం తదుపరి బాధ్యత. వాటిని ప్రజలెంత వరకూ నమ్మారు, ఎంత ఆమోదించారు అన్న వాటిపై ఆ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంది. ప్రజలు పూర్తి విశ్వాసం కనపర్చినా వాటిని వోట్ పవర్‌గా మార్చుకోవడం, అలా మార్చుకోగల పటిష్టమైన పార్టీ నిర్మాణం చేసుకోవడం ఇంకో రాజకీయ గమ్యం ఆ పార్టీకి. ఏదైనా ప్రజలకు చేరువ కావడం ప్రాథమిక అంశం కాబట్టి ఆ దిశగా ఆ పార్టీ చేస్తున్న ఈ బృహత్ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే. ఎందుకంటే ఆ పార్టీ బలపడడం ఆ పార్టీకే సంబంధించిన వ్యవహారం కాదు. దేశానికి కూడా మేలు చేసే కార్యక్రమం. రాష్ట్రాల వారీగా బలమైన ప్రాంతీయ పార్టీలు ఎక్కువగానే ఉన్నా, జాతీయ స్థాయిలో బీజేపీ కి సవాల్ చేసే స్థాయి పార్టీలు లేవు. దేశానికి బలమైన స్థిరమైన అధికార పక్షం ఎంత అవసరమో, బలమైన ప్రతిపక్షం కూడా అంతే అవసరం. ఒకప్పుడు తిరుగులేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎక్కడా తిరగలేని పార్టీగా మిగిలింది. ప్రజల నుండి దూరమై, నాయకత్వలేమి తో కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. అయినా దేశ వ్యాప్తంగా ఆ పార్టీ ఎంతో కొంత గుర్తింపుని కలిగే ఉంది. కాబట్టి ఆ పార్టీ బలపడితే జాతీయ స్థాయిలో దీటైన ప్రత్యామ్నాయం కాలేకపోయినా, అలాంటి ప్రాంతీయ ప్రత్యామ్నాయాల్ని కలిపి ఉంచగల శక్తిగా ఉంటుంది. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి అవసరం ఇది.

## ప్రజాపాలన కథనం పై స్పందించిన అధికారులు

### అంబేద్కర్ కోనసీమ జిల్లా గా ప్రభుత్వ బోర్డు మార్పు




అమలాపురం( ప్రజాపాలన): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అమలాపురం ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ముఖ్య ప్రణాళికాధీకారి కార్యాలయం బోర్డు కోనసీమ జిల్లా గానే ఉండటంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేర్చకపోవడం వరసగా ప్రజాపాలన దినపత్రిక లో కథనాలు రావడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం కి ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ




జిల్లా ప్రభుత్వ ముఖ్య ప్రణాళికాధీకారి కార్యాలయం బోర్డు దర్శనమిచ్చింది.ఇదేదో మొదటిలోనే బోర్డు మార్పు చేసి ఉంటే బాగుండేది కదా అని కొందరు రాజకీయ విశ్లేషకులు భావన.దినపత్రిక లో కథనం వస్తేగాని ప్రభుత్వ బోర్డు మార్చేలేదని ఇప్పటికీ అయిన అధికారులు స్పందించినందుకు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## పేదలకు అన్నం పెట్టడమే తెదేపా లక్ష్యం



భీమవరం, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరిజిల్లా తెదేపా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద అన్నా క్యాంటీన్ దగ్గర పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెదేపా నేతలు పుట్టినరోజు కేక్ కట్ చేసి తోట సీతారామలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అన్న ఎన్టీఆర్ పేరుమీద నెలకొల్పిన అన్న క్యాంటీన్లను జగన్ అధికారం చేపట్టాక నిర్వీర్యంచేసి పేదలకు ఆకలి కష్టాలు తెచ్చారని విమర్శిస్తూ పేదల ఆకలి తీర్చడమే తెదేపా లక్ష్యమని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లవద్ద పేదలకు అన్నదానం నిర్వహిస్తుండగా వైసీపీ నాయకులు దుర్మార్గంగా అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయడం తగదని విమర్శించారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలు ఆకలితో ఉండకూడదని చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 5 రూపాయలకే టిఫిన్, భోజనాలు అందించగా వైసీపీ జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో భీమవరం మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృధ్విశంకర్, వీరవాసరం మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, ఐటిడిపి నాయకులు మరపట్ల శ్యాంబాబు, బొడ్డు మోహన్, కడలి వాసు, నాయకులు ఎద్దు ఏసుపాదం, మాదాసు కనకదుర్గ, కోళ్ల నాగబాబు, గునుపూడి తిరుపాల్, మైలాబత్తుల ఐజాక్ బాబు, గంటా త్రిమూర్తులు, నాగిడి తాతాజీ, పంతం వెంకటేష్, సతీష్, మద్దుల రాము, కోళ్ళ సీతారాం, సయ్యద్ నసీమాబేగం, పడమట సోమేశ్వరరావు, పాల శ్రీరామదాస్, మాత సురేష్, మండవల్లి ఈశ్వర్, మద్దుల మా, ఎస్.కె రబ్బానీ, ఎండి ఫిరోజ్, యలమంచిలి శ్రీనివాస్, తిప్ప బాలముత్యం, బండి రాజేష్, నేదునూరి గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, నల్లం గంగాధర్, బొక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తోట సీతారామలక్ష్మి జన్మదిన వేడుకలు



నరసాపురం, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జి తోట సీతారామలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరిరామరాజు ఆధ్వర్యంలో తోట సీతారామలక్ష్మి పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పొత్తూరి రామరాజు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. తోట సీతారామలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, గుబ్బల నాగరాజు, కొప్పాడ రవీంద్రనాథ్, వాతాడి ఉమా, పొన్నాల నాగబాబు, అధికారి అనంతరామారావు, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, కొలచన శ్రీపద్మ, బస్వాని నాగమణి బోరా చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

మచిలీపట్నం కలెక్టరేట్ :12 సెప్టెంబర్ ప్రజాపాలన :వివిధ ప్రభుత్వ శాఖల వద్ద పెండింగ్లో ఉన్న కోర్టు కేసులను పరిష్కరించాలని, అందుకు ఆయాకేసులకు సంబంధించిన వివరాలతో కౌంటర్లను వేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులనుఆదేశించారు. సోమవారం ఆయన స్పందన సమావేశపు హాల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం స్పందనకు హాజరైన జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూకంటెమ్ ఆఫ్ కోర్టు, లెగసి తదితర కేసులు జిల్లా అధికారులు లాగిన్లోనే ఉండిపోయాయన్నారు.అధికారులు వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు అసైన్ చేయాలని సూచించారు. అత్యధికంగా మత్స్యశాఖ వద్ద 108 లెగసి కేసులు ఉన్నాయని, మార్కెటింగ్ 65, మెడికల్ విభాగం 44, పోలీస్ శాఖ 24,ఎండోమెంట్ 14, జిల్లా పంచాయతీరాజ్ శాఖ వద్ద 9 అధిక మొత్తంలో పెండింగ్ కేసలు ఉన్నాయన్నారు.వాటిన్నింటిని పరిష్కరించి కేసులను జీరో చేయాలన్నారు.అదేవిధంగా స్పందన అర్జీలపై కలెక్టర్ మాట్లాడుతూ తమ వద్దకు వచ్చిన అర్జీలను సకాలంలోపరిష్కరించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఎవరూ కూడా అర్జీలను పెండింగ్ లో ఉంచరాదన్నారు.

అర్జీల వివరాలు:-

అక్రమ మద్యం, శీతల పానీయాలు ప్రవేశంతో ఉపాధి కోల్పోతున్న కల్లుగీత కార్మిక కుటుంబాలనుఆదుకోవాలని, సంక్షేమ పథకాల అమలులో కల్లుగీత కార్మికులకు సైతం సంక్షేమ పథకాలను అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం తరపున జుత్తిగ నరసింహమూర్తి, ఎర్రా దేవుడు అర్జీసమర్పించారు.తనకు 70 సెంట్ల పొలం ఉందని, గత సీజన్లో ఈ-క్రాప్ నగదు పడలేదని, ఆ నగదునుఇప్పించవలసిందిగా తోట్లవల్లూరు మండలం పాములలంక గ్రామానికి చెందిన శీలం కోటేశ్వరరావు అర్జీఇచ్చారు.మనస్పర్థల కారణంగా తన భర్త నుంచి విడిపోయి ఇద్దరి పిల్లలతో తల్లి దగ్గర ఉంటున్నానని,బ్రతుకు తెరువు కోసం జీఎన్ఎం నర్సింగ్ సర్టిఫికెట్లను తన భర్త నుంచి ఇప్పించవలసిందిగా పామర్రుమండలం దేవానందపురం గ్రామానికి చెందిన తలారి జ్యోతి అర్జీని సమర్పించారు. పేద కుటుంబానికి చెందిన తాను వికలాంగుడనని, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నానని,కుటుంబాన్ని పోషించుకొనుటకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కంకిపాడు మండలం కుందేరు గ్రామానికిచెందిన తాడంకి ఆదినారాయణ అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. బాపులపాడు మండలం, బిళ్లనపల్లి గ్రామంలో కొంత మంది భూస్వాములు తహసీల్దార్, వీఆర్వో,సర్వేయర్ల సహకారంతో గ్రామంలోని అసైన్డ్ భూములను ఆక్రమించుకొని పామాయిల్ సాగుచేస్తున్నారని, దీనిపై విచారణ జరిపించాలని గ్రామానికి చెందిన పామర్తి ధనుంజయుడు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ముడా వీసి బి.నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు కృష్ణంరాజు మృతికి సంతాపం

అమలాపురం, సెప్టెంబర్ 12, (ప్రజాపాలన ప్రతినిధి ): ప్రముఖ చలనచిత్ర నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు మృతి కళారంగానికి తీరని లోటని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అంతర్జాతీయ కళా సాహిత్య సాంస్కృతిక ఆధ్యాత్మిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , హైకోర్టు న్యాయవాది ముషిణి రామకృష్ణారావు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు . అమలాపురం సూర్యానగర్ లో మానవతా కళాప్రాంగణంలో సంస్థ సభ్యులు ముషిణి రామకృష్ణారావు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో కోనసీమ నలుమూలలనుడి కళాకారులు పాల్గొని నటుడు కృష్ణం రాజు ఆకస్మిక మృతికి వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు . విజయవంతమైన అనేక చిత్రాలలో తనదైన శైలి లో నటించి అభిమానుల హృదయాల్లోకృష్ణంరాజు సుస్థిరంగా నిలిచారని కళాకారులు తమ ప్రసంగాలలో కృష్ణంరాజు నటనా వైభవాన్ని కొనియాడారు . కృష్ణంరాజు మృతికి సంతాపం తెలిపిన వారిలో డా . రాయుడు శ్రీరామచంద్రమూర్తి ప్రముఖ జానపద కళాకారులు టివి రేడియో లఘుచిత్ర కళాకారులు కడలి సత్యనారాయణ , ఎస్ రాధాకృష్ణ , ఎస్ వెంకటేశ్వరరావు , జి గోవిందరావు , ఎం డి బాబ్జీ సీనియర్ జర్నలిస్టు బి రెడ్డి బాబు, వై ఆర్ కె రాము , షేక్ ఖాదర్ వలి ,మాడా రాము ,పి ఉదయవర్మ , ఎం రాంబాబు తదితరులు ఉన్నారు .

## ఎంపీపీ,జడ్పీటీసీ చేతుల మీదుగా వైఎస్సార్ బీమా అందజేత



గోకవరం సెప్టెంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధి: గోకవరంలో స్థానికంగా నివస్తున్న కాకి సంతోషిని అనే మహిళ తన భర్త చనిపోవడం జరిగింది.ఆ కుటుంబానికి గోకవరం వైసీపీ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు అండగా నిలిచి వై.యస్.ఆర్ భీమా వచ్చే విధంగా కృషి చేశారు. ఈరోజు పంచాయతీ కార్యాలయంలో భర్తను కోల్పోయిన కాకి సంతోషిని అనే మహిళా లబ్ధిదారునకు వై.యస్.ఆర్ భీమా క్రింద 1,00,000 రూపాయిలు చెక్కును అందజేసిన గోకవరం వైసీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు.ఈ కార్యక్రమంలో గోకవరం జడ్పీటీసీ దాసరి శ్రీరంగ రమేష్ ,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,రాష్ట్ర క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కమిటీ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్,ఎంపీటీసీ నరాల శెట్టి గౌతమి నరసయ్య,ఎంపీటీసీ ఉనుకూరి ఆశిరమ్మ ఏసు రత్నం,టౌన్ కన్వీనర్ చింతల అనిల్ మరియు పంచాయతీ కార్యదర్శి టంకటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల స్కీం ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ పంపిణీ



గోకవరం సెప్టెంబర్ 12 ప్రజాపాలన ప్రతినిధి: పేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను కామరాజుపేట గ్రామంలో కప్పల సత్తిబాబు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత గ్యాస్ కలెక్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో సోమవారం నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు నిరుపేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కలెక్షన్ ఇచ్చే కార్యక్రమం కాపు పేట వినాయకుడు ఆలయం వద్ద ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అడపా వెంకటరావు,ఎంపీటీసీ మజ్జురి అప్పారావు,సొసైటీ అధ్యక్షులు పిడుం సతీష్ కుమార్,వైసీపీ నాయకులు గొంతున అర్జున్,కాకి ప్రసాద్,జనసేన నాయకులు రాజమంద్రపు నరసింహమూర్తి,మార్కొండ నాగేశ్వరరావు,రాజమంద్రపు సుబ్బారావు,పాల్గొని వారి చేతి మీదగా ఉచిత గ్యాస్ సిలిండరీలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు గొంతున అర్జున్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలయికతో రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ప్రధానమంత్రి ఉజ్వల స్కీం అనే పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య బాధ్యత వహించిన నెల్లిపూడి గ్రామస్తులు మాజీ సొసైటీ అధ్యక్షులు సంకుమల్ల ఏసు అధ్యక్షతన కామరాజుపేట గ్రామంలో 110 మంది మహిళలకు గ్యాస్ పొయ్య,సిలిండర్, రెగ్యులేటర్,కలెక్షన్ తో అందించడం జరిగిందన్నారు.అదేవిధంగా నిరుపేదలను గమనించి తమ వంతు బాధ్యతగా పేద కుటుంబాలకు గ్యాస్ కలెక్షన్లు అందించడంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కప్పల సత్తిబాబుకు,గ్రామ ప్రజలు తరపున అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింల అండ వైయస్సార్ షాదీ తోఫా: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు సెప్టెంబర్12( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆదేశాల మేరకు ఎన్నికల వ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క పేద ముస్లిం మైనారిటీల వివాహ నిర్వహణకు ఆర్థిక అండగా, జంటకు లక్ష రూపాయలు చొప్పున, రాష్ట్ర ప్రభుత్వం "వైఎస్సార్ షాదీ తోఫా"ను ప్రకటించడం యావత్తు పేద ముస్లిం మైనారిటీలందరికి అత్యంత సంతోషకరమైనదని పొన్నూరు వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నారు.భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఎంతో విలువైన కార్యక్రమం ఇది. ఘనత వహించిన ప్రియతమ నాయకులు, మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్రంలోని యావత్తు ముస్లిం మైనారిటీలు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కుమారదేవంలో భారీ వినాయక నిమజ్జనం



తూర్పు గోదావరి జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: కొవ్వూరు మండలం కుమారదేవం మధ్యపేట లో వేంచేసిన శ్రీ వరసిద్ధి వినాయకుని ఊరేగింపు డి.జె ప్రోగ్రాం తో దద్దరిల్లింది ,కుల మత భేదాభిప్రాయాలు లేకుండా పెద్దలు,యువకులు ఉత్సహంతో స్టెప్పులు వేస్తూ కుమారదేవం గ్రామ వీధుల్లో అంగ రంగ వైభవంగా జరిగింది ఈకార్యక్రమంలో మహిళా భక్తులు, పెద్దలు చిన్నలు భారీ స్థాయిలో పాల్గొన్నారు

## మంత్రి విశ్వరూప్ ని పరామర్శించిన వైస్సార్సీపీ నాయకులు



అమలాపురం (ప్రజా పాలన): ఇటీవలేఅస్వస్థకు గురై కోలుకుని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ని,అల్లవరం,అమలాపురం, ఉప్పల గుప్తం,అయినవల్లి ,కొత్తపేట,మండలాలుకిచెందిన వైస్సార్సీపీ నాయకులు నాతి శ్రీనివాసరావు బృందం సోమవారం హైదరాబాదులో మంత్రి విశ్వరూప్ పరామర్శించి,ఆయన ఆరోగ్యం పరిస్థితిఅడిగి తెలుసుకున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బొంతు శ్రీను,సబ్బితి సుజన్ సబ్బితి బాలు,ఉప్పే సతీష్ ,చిత్రపు శ్రీను,సత్యాల మోహన్,తాడి రాజేష్.పెయ్యిల రమణ తదితరులు పాల్గొన్నారు

## ఫ్లెక్సీలు ఏర్పాటు కు పంచాయతీ అనుమతి కచ్చితంగా తీసుకోవాలి



అమలాపురం( ప్రజా పాలన): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో పోలీసు ఉన్నతాధికారులు వారి ఆదేశాలతో గ్రామంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినటువంటి వివిధ రకములైన అన్ని ఫ్లెక్సీలను వెంటనే ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించవలసిందిగా కోరడమైనది. ఫ్లెక్సీలు వల్ల "లా అండ్ ఆర్డర్ " ప్రాబ్లం కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ వచ్చినందువల్ల ముందస్తు జాగ్రత్త చర్యగా సోమవారం ఫ్లెక్సీలను ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించడం జరిగినది. ఫ్లెక్సీల తొలగింపులును గ్రామ పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గ శ్రీను పర్యవేక్షించడం జరిగినది. పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గ శ్రీను మాట్లాడుతూ ఇక పై గ్రామంలో ఎక్కడైనా ఫ్లెక్సీలు పెట్టదలచినవారు తప్పనిసరిగా గ్రామపంచాయతీ వారు అనుమతితీసుకొనవలెనని, అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించడంతో పాటు గా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని గ్రామ పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గ శ్రీను గ్రామ ప్రజలకు తెలియజేశారు.

# ఇద్దరు మహిళా మంత్రులకు ఉద్వాసన తప్పదా..?

విజయవాడ, సెప్టెంబర్ 12 :సీఎం జగన్ మరో సారి తన కేబినెట్ ను పునర్వ్యవస్థీకరించనున్నారా? ఇటీవల కేబినెట్ సమావేశం అనంతరం ఆయన కొందరు మంత్రులను ఉద్దేశించిన నేరుగా, మరి కొందరిపై పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు, వ్యక్తం చేసిన ఆగ్రహం, మంత్రి పదవులు పీకేస్తా జాగ్రత్త అంటూ చేసిన హెచ్చరికలను బట్టి చూస్తే ఔననే అనాల్సి వస్తుంది. ఆయన హెచ్చరికల అనంతరం కూడా కేబినెట్ మంత్రులలో పెద్దగా మార్పు కనిపించకపోవడంతో మంత్రి వర్గాన్ని మరో సారి పునర్వ్యవస్థీకరించాలన్న నిర్ణయానికి జగన్ వచ్చేశారని పార్టీ శ్రేణులే అంటున్నాయి. మోస్ట్లీ నవంబర్ లో జగన్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడతారనీ, ప్రస్తుత కేబినెట్ లో కనీసం అరడజను మందికి ఉద్వాసన తప్పదనీ కూడా పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఎన్నాళ్లో వేచిన ఉదయం అన్నట్లుగా సుదీర్ఘ ఎదురు చూపుల అనంతరం గత కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో పర్యాటక శాఖ మంత్రి పదవి దక్కిన రోజాకు తదుపరి పునర్వ్యవస్థీకరణలో అంటే నవంబర్ లో ఆమె పదవికి ఎసరు వచ్చే అవకాశం ఉందనీ పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. మరో మహిళా మంత్రి విడదల రజనికి కూడా ఉద్వాసన తప్పక పోవచ్చునని అంటున్నారు. రోజాపై జిల్లాలోనే కాకుండా, మంత్రి పదవి చేపట్టిన తరువాత ఆమె వ్యవహారశైలిపై అన్ని వర్గాల నుంచీ విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆమెను కేబినెట్ నుంచి తప్పిస్తారనీ, ఇక మరో మహిళా మంత్రి విడదల రజనీ అయితే సామాజిక మాధ్యమంలో సొంత ప్రచారంపై పెడుతున్న శ్రద్ధ, పార్టీ వ్యవహారాలలోనూ, విపక్ష విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలోనూ చూపడం లేదన్నది జగన్ భావనగా చెబుతున్నాయి. అందుకే జగన్ ఆరు నెలల వ్యవధిలోనే తన మంత్రివర్గాన్ని మరో సారి పునర్వ్యవస్థీకరించాలన్న నిర్ణయానికి వచ్చారంటున్నారు.ఆరు నెలల కిందట జగన్ కొత్త టీమ్ ను ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అసంతృప్తి జ్వాలలు ఎగసి పడ్డాయి. 2019 ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కేబినెట్ కూర్పు చేసిన సందర్భంగా ఈ కేబినెట్ ను రెండున్నర సంవత్స రాలు మాత్రమేననీ, రెండున్నర సంవత్సరాల అనంతరం కొత్త టీమ్ ను ఏర్పాటు చేసుకుంటాననీ జగన్ విస్పష్టంగా చెప్పారు. అన్నట్లుగా సరిగ్గా రెండున్నర సంవత్సరాలకే కాకుండా మూడేళ్లు కావస్తుండగా జగన్ తన మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు. అయితే ఆయన ముందుగా చెప్పిన విధంగా మొత్తం కేబినెట్ ను మార్చేయలేదు.కొందరు పాతవారిని కొనసాగిస్తూ కొందరిని తప్పించి కొత్తవారికి స్థానం కల్పించారు. ఈ కారణంగానే ఉద్వాసనకు గురైన మంత్రులలో అసంతృప్తి భగ్గుమంది కొందరు బహిరంగంగానే తమ అసంతృప్తి వ్యక్తం చేయగా, మరి కొందరు మౌనం దాల్చి తన నిరసనను, అసంతృప్తిని వ్యక్తం చేశారు. మొత్తంగా జగన్ 2.0 టీమ్ లో గట్టిగా మాట్లాడేవారు కానీ, విపక్ష విమర్శలను దీటుగా ఎదుర్కొనేవారు కానీ లేరన్న భావన సీఎం జగన్ లోనే కాదు, పార్టీ శ్రేణుల్లో కూడా వ్యక్తమౌతున్నది. ఈ నేపథ్యంలోనే జగన్ సతీమణి భారతిపై ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఆరోపణలు వెల్లువెత్తిన సందర్భంగా కేబినెట్ సహచరులే కాదు.. పార్టీలో ఎవరూ కూడా దీటుగా స్పందించకపోవడంతో జగన్ లో అసహనం కట్టలు తెంచుకుం దంటున్నారు. ఆ కారణంగానే కేబినెట్ సహచరులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా మరోసారి మంత్రి వర్గాన్ని పునర్వ్యవస్థీకరించి నోరున్న మంత్రులకు చోటు కల్పించాలన్న నిర్ణయానికి వచ్చేశారని చెబుతున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అనివార్యమని నిర్ధారణ అయిన తరువాతనే కొడాలి నాని మళ్లీ తన గొంతు సవరించుకున్నారనీ, చంద్రబాబుపై, ఆయన కుమారుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై పూర్వంలా పరుష పదజాలంతో విమర్శలు గుప్పించారనీ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తొలి మంత్రివర్గంలో పదవి కోల్పోయిన కొడాలి నానికి మలి పునర్వ్యవస్థీకరణలో పదవి గ్యారంటీ అని పరిశీలకులు అంటున్నారు.

## దగ్గరవుతున్న దూరవిద్య

విశాఖపట్టణం, సెప్టెంబర్ 12,: దూరవిద్య విధానం ద్వారా అందరికీ నాణ్యమైన విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం పనిచేస్తోంది. విద్యార్థులు దేశంలో ఎక్కడ నుంచైనా సేవలు పొందే దిశగా మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో బీకామ్, ఎంఏ సోషియాలజీ కోర్సులను అందిస్తున్న ఏయూ దూరవిద్య కేంద్రం మరిన్ని సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం అందిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలు, పరీక్షలకు దరఖాస్తు, ఫీజుల చెల్లించడం వంటి వాటిని ఆన్‌లైన్‌లోనే చేసేలా చర్యలు తీసుకుంది. ఇప్పటికే సెప్టెంబర్ 5న ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయగా ఆన్‌లైన్‌లో 250 మంది దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 25 వరకు దరఖాస్తుకు అవకాశముంది. ఈ దూర విద్యా కోర్సులకు రెగ్యులర్ కోర్సుల తరహాలోనే సెమిస్టర్ విధానం ఉంటుంది. అదేవిధంగా గ్రేడింగ్ విధానం కూడా ప్రవేశపెట్టారు. ప్రాంతాల విద్యార్థులు సైతం సులువుగా తమకు నచ్చిన కోర్సులను అభ్యసించేలా ఆన్‌లైన్‌లో ప్రవేశాలు పొందే అవకాశం ఏయూ కల్పిస్తోంది. దీనిలో భాగంగా విద్యార్థులు నిర్దేశిత లింక్‌ను క్లిక్ చేయాలి. అనంతరం లెర్నర్ ఎన్‌రోల్‌మెంట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ విద్యార్థులు తమ వ్యక్తిగత, సామాజిక, విద్యా సంబంధ వివరాలు సమర్పించాలి.అలాగే పదో తరగతి, కులధ్రువీకరణ, విద్యార్హత తెలిపే సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి. దీంతో దరఖాస్తు చేయడం పూర్తవుతుంది. ఆ తర్వాత కోర్సుల వారీగా నిర్దేశిత ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత వర్సిటీ అధికారులు.. విద్యార్థుల దరఖాస్తు, తదితర వివరాలను పరిశీలించి.. అర్హత ఉన్నట్లయితే ప్రవేశాన్ని ధ్రువీకరిస్తారు. ఫోన్‌లో ఇంటర్నెట్ ద్వారా కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థి దూరవిద్యా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు.

# లక్ష్మీపార్వతితో ప్లస్సా, మైనస్సా..?



విజయవాడ, సెప్టెంబర్ 12,:సమైక్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సతీమణి నందమూరి లక్ష్మీపార్వతికి రాజకీయాలు, సాహిత్యం రెండూ ప్రత్యేకాంశాలు. సాహిత్యసభలు, సమావేశాల్లో ఆమె రాజకీయాల గురించి ప్రస్తావించారు. రాజకీయ వేదికల మీద సాహిత్యం గురించి ప్రస్తావించరు. 1996 నుంచి 99 వరకూ పాతపట్నం ఎమ్మెల్యేగా ఉన్నారు.ఆ తర్వాత మళ్లీ పోటీ చేసినపుడు ఆమె అదే నియోజకవర్గం నుంచి పరాజయం పాలయ్యారు. దాంతో క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. అయితే 2014 ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆమె జగన్ ఆహ్వానం మేరకు వైసీపీలోకి వెళ్లారు. అప్పటికే టీడీపీ, చంద్రబాబు నాయుడు మీద ఆమె ఆగ్రహం అనేక వేదికల మీద వ్యక్తం చేస్తువస్తున్నారు. వైసీపీ పంచన చేరినప్పటి నుంచి అందుకు రెండింతలు విమర్శలతో విరుచుకుపడుతూ వచ్చారు. టీడీపీ అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం వెనుక చాలా కుట్రలు జరిగాయని లక్ష్మీ పార్వతి చేసిన ఆరోపణలు వైసీపీకి అప్పట్లో టీడీపీపై విరుచుకుపడేందుకు అస్త్రాలుగా మారాయి. క్రమేపీ ఆమె జగన్ కు అభిమానపాత్రురాలయ్యారు. దాంతో తెలుగు అకాడమీ ఛైర్మన్ పదవి దక్కింది. అప్పటి నుంచీ వీలు దొరికినపుడల్లా టీడీపీ మీద ఆమె విమర్శల వాగ్బాణాలు సంధిస్తూనే ఉన్నారు. లక్ష్మీపార్వతి చేస్తున్న ఆరోపణల్లో పస ఎంత అనేది వైసీపీ నాయకులు అంచనా వేశారో లేదో తెలీదు గాని ఆమె గట్టిగా వాదించడం, చంద్రబాబు మీద తీవ్ర ఆగ్రహంతో రగిలిపోవడాన్ని జగన్ తమకు అనుకూలించే విధంగా మార్చుకునే యత్నాలు చేశారు.అయితే క్రమేపీ ఆమె వాక్చాతుర్యం, ఆరోపణలు ఏవీ కూడా వైసీపీకి పెద్దగా ఉపయోగపడే విధంగా లేవన్నది వైసీపీ నాయకులు గమనించారన్నది విశ్లేషకుల మాట. ఆమె ప్రతీ మాట,ప్రతి విమర్శా కేవలం చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా ఉంది తప్ప టీడీపీని ఇరుకున పెట్టే పదునయిన బాణాల్లా ఎంత మాత్రం లేవు. దీంతో జగన్‌తో పాటు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు లక్ష్మీపార్వతిని కేవలం 'గౌరవ' పాత్రకే పరిమితం చేసేశారు. కాలం మారుతున్నా, జగన్ ప్రభుత్వం మీద విమర్శలు, వ్యతిరేకత వెల్లువెత్తుతున్నా, లక్ష్మీపార్వతి మాత్రం చంద్రబాబు నామ స్మరణ మానలేదు. కొంత కాలం క్రితం చంద్రబాబు ఆస్తుల వివరాలు వెల్లడించాలంటూ కోర్టు మెట్టెక్కారు. కోర్టు కేసు కొట్టేసింది. దీంతో సుప్రీం మెట్టెక్కారు. విచారణల అనంతరం సుప్రీం కోర్టు అసలు టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆస్తులను ప్రశ్నించడానికి లక్ష్మీపార్వతి అర్హత ఏమిటని ప్రశ్నించింది. ఆమెకు బాబు ఆస్తుల గురించి అడిగే అధి కారం, చట్టపరంగా హక్కూ లేదని కరాఖండీగా సుప్రీం చెప్పింది. నిత్యం బాబు జపంతో కాలంగడుపుతున్న లక్ష్మీపార్వతికి సుప్రీం మొట్టికాయల వల్ల వైసీపీ ప్రభుత్వానికి కూడా ఎదురుదెబ్బ తగిలిందనడంలో సందేహం లేదు. లక్ష్మీ పార్వతి చంద్రబాబుపై సంధిస్తున్న విమర్శల వల్ల వైసీపీకి ఎటువంటి ప్రయోజనం చేకూరకపోవడం అటుంచి, నష్టం కూడా వాటిల్లుతోందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

# శ్రీకాళహస్తి టీడీపీకి సుస్తి




తిరుపతి, సెప్టెంబర్ 12, :కాళహస్తి నియోజకవర్గంలో టీడీపీ ఆరుసార్లు గెలిచింది. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఒక్కరే టీడీపీ నుంచి ఐదుసార్లు గెలిస్తే? ప్రస్తుతం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా బొజ్జల తనయుడు సుధీర్‌రెడ్డే ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు కూడా. ఒకప్పుడు శ్రీకాళహస్తిలో పార్టీకి బొజ్జల ఫ్యామిలీ అసెట్ అయితే.. ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన సుధీర్‌రెడ్డి మైనస్ అయ్యారనేది తెలుగు తమ్ముళ్ల ఆవేదన. గత ఎన్నికల్లో ఓడిన తర్వాత నియోజకవర్గంలో అందుబాటులో లేకుండా పోయారనేది శ్రీకాళహస్తి టీడీపీ కేడర్ ఆరోపణ. అధికార పార్టీపై పోరాటం చేస్తున్నా.. భరోసా ఇచ్చే వాళ్లే లేరని.. ఇంఛార్జ్ ఎక్కడున్నారో కూడా తెలియదని మండిపడుతున్నారట. మూడేళ్లుగా ఇంచుకూడా మార్పు లేదన్నది శ్రేణులు చెప్పేమాట.ఆ మధ్య స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో శ్రీకాళహస్తిలో తళుక్కుమన్నారు బొజ్జల సుధీర్‌రెడ్డి. తర్వాత ఆయన తండ్రి గోపాలకృష్ణారెడ్డి ఆస్పత్రిలో చేరడంతో హైదరాబాద్‌కే పరిమిత అయ్యారు. గోపాలకృష్ణారెడ్డి మే నెలలో కాలం చేశారు. ఆ తర్వాత సుధీర్‌రెడ్డి మరీ నల్లపూసయ్యారనేది పార్టీ వర్గాల మాట. ఇంఛార్జ్ తీరుతో విసుగెత్తిన పార్టీ ద్వితీయశ్రేణి నేతలు.. కొందరు వైసీపీలోకి జంప్ అయిపోయారు. వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి.. ఇక్కడ టీడీపీని ఖాళీ చేసే పనిలో పడ్డారు. ఇదంతా తెలిసినా సుధీర్‌రెడ్డి టీడీపీ పరంగా చురుకైన పాత్ర పోషించడం లేదట.ఈ నెల 16న బాదుడే బాదుడు కార్యక్రమం కోసం చంద్రబాబు శ్రీకాళహస్తి వస్తున్నారు. అప్పుడైనా ఇంఛార్జ్ సుధీర్‌రెడ్డి వస్తారా లేదో క్లారిటీ లేదట. ఈ సమస్య సుధీర్‌రెడ్డి వరకు చేరిందో ఏమో.. ఆయన వర్గం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిందట. కుటుంబ సమస్యల వల్లే శ్రీకాళహస్తికి రాలేకపోతున్నారని.. చంద్రబాబు కాలు పెట్టాక.. సరికొత్త సుధీర్‌రెడ్డిని చూస్తారని కేడర్‌కు బూస్టర్ డోస్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారట. అయితే సొంత పార్టీతోపాటు.. వైసీపీ నుంచి కూడా సుధీర్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. వాటికి చెక్ పెట్టాలంటే సుధీర్‌రెడ్డి తీరు మార్చుకోవాలన్నది లోకల్ టీడీపీ నేతలు చెప్పేమాట. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచీ క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తేకానీ.. పార్టీకి పూర్వ వైభవం రాదనేది తమ్ముళ్ల వాదన. శ్రీకాళహస్తిలో టీడీపీ పుంజుకోవాలంటే యాక్షన్ ప్లాన్ మార్చాలని చెబుతున్నారు. ఈ దిశగా సుధీర్‌రెడ్డి పార్టీ పెద్దలు కూడా తగిన సూచనలు చేయాలని కేడర్ సూచిస్తోందట. మరి.. శ్రీకాళహస్తి టీడీపీకి చేసిన సుస్తికి పార్టీ ఎలాంటి మందు వేస్తుందో చూడాలి.

# మరిన్ని కొత్త పథకాలతో జగన్



విజయవాడ సెప్టెంబర్ 12,:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పీడ్ పెంచారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్లు సమయం ఉన్నప్పటికీ ఇటు ప్రభుత్వ పరంగా, అటు పార్టీ పరంగా ప్రజల్లోకి వెళ్లేందుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కొత్త పథకాలను ప్రవేశపెడితే జనం నమ్మరని భావించిన జగన్ రెండేళ్ల ముందు నుంచే తాను అనుకున్న ప్రకారం పథకాలను ప్రజలకు అందించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాలను వచ్చే నెల 1వ తేదీ నుంచే అమలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్ మరింత స్పీడ్ పెంచాలని సిద్ధమయ్యారు. తాము చెప్పినట్లుగానే 98.44 శాతం మ్యానిఫేస్టోను అమలు పర్చామని వైసీపీ నేతలు చెబుతున్నారు. మూడేళ్ల నుంచి వివిధ పథకాల కింద 1.50 లక్షల కోట్ల రూపాయలను వివిధ వర్గాల ప్రజలకు నేరుగా నగదు రూపంలో అందించారు. ఇక ఆరోగ్యశ్రీ వంటివి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నంలో ఉన్నారు. ఐదు లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారందరికీ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేయడంతో పాటు వ్యాధుల సంఖ్యను కూడా పెంచి అందరికీ చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు.గతంలో ఉన్న పథకాలకు మరింత మెరుగులు దిద్దుతున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పెళ్లి కానుక ఉన్నప్పటికీ లబ్దిదారులకు అందించే సొమ్మును మరింత పెంచారు. మార్గదర్శకాల్లోనూ మార్పులు చేశారు. పాత పథకాలతో పాటు కొత్త పథకాలను కూడా డిజైన్ చేస్తున్నారు. అర్హులైన అందరికీ రెండేళ్ల పాటు పథకాలను అందించాలన్న లక్ష్యంతో జగన్ ప్రభుత్వం ఉంది. ప్రత్యర్థులు ఏకమై వస్తారని తెలుసు. అందరూ ఏకమై వచ్చినా ఎక్కువ మంది ప్రజలు తన వెంట ఉండేలా జగన్ ఇప్పటి నుంచి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కనిపిస్తుంది. వేరే పార్టీకి ఓటేస్తే ఈ పథకాలు అందవేమోనన్న భయాన్ని జనంలో జగన్ కల్పించే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ రెండేళ్లు జగన్ ప్రభుత్వానికి కీలకం. ఒక వైపు ఆర్థికంగా ఇబ్బందులు. మరోవైపు పథకాలను ప్రజలకు అనుకున్నవి అనుకున్నట్లుగా చేర్చడం జగన్ కు కత్తిమీద సామేనని చెప్పక తప్పదు. ఇప్పటికే అప్పులు చేసి ప్రజలు పప్పు బెల్లాలను పంచినట్లు డబ్బులు పంచుతున్నారని జగన్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. అయినా ఇలాంటి విమర్శలను జగన్ పట్టించుకోదలచుకోనట్లుంది. ఎవరు ఏమనుకున్నా తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతోనే ఆయన పనిసాగుతుంది. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ఏపీ ప్రజలకు అందే అవకాశాలను కొట్టిపారేయలేం. వైరి పక్షానికి ఛాన్స్ ఇవ్వకుండా ముందుగానే తాను అన్ని రకాలుగా జనాలను దరి చేర్చుకోవాలన్నది వైసీపీ అధినేత తాపత్రయంగా కనిపిస్తుంది. చూడాలి మరి రానున్న రోజుల్లో మరెన్ని పథకాలు గ్రౌండ్ కానున్నాయో?

# ప్రకాశం వైసీపీలో ఇంటిపోరు..!



ఒంగోలు, సెప్టెంబర్ 12, :బుర్రా మధుసూదన్ యాదవ్. ప్రకాశం జిల్లా కనిగిరి ఎమ్మెల్యే. ఇదే నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత సత్యనారాయణరెడ్డి.. ప్రస్తుతం రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్. ఈ ఇద్దరు అధికార పార్టీ నాయకుల మధ్యే రాజకీయం వేడి సెగలు రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని మధుసూదన్ యాదవ్ చూస్తుంటే.. ఈ దఫా లోకల్ లీడర్‌కే ఛాన్స్ ఇవ్వాలని సత్యానారాయణరెడ్డి కొత్త పల్లవి అందుకున్నారు. దీంతో వైసీపీ శిబిరంలో కొత్త సమీకరణాలు.. పార్టీ పెద్దలు తీసుకునే నిర్ణయంపై ఆసక్తి పెరుగుతోంది. బుర్రా మధుసూదన్ యాదవ్ 2014లోనూ ఇదే కనిగిరిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మాత్రం గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. వాస్తవానికి ఆయన సొంతూరు కొండెపి నియోజకవర్గంలోని టంగుటూరు మండలంలో ఉంది. ఈ అంశాన్నే సొంతపార్టీలోని ఎమ్మెల్యే వైరివర్గం చర్చకు పెడుతోంది. లోకల్.. నాన్ లోకల్ అని రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తోంది. ఈ వర్గపోరు రెండు శిబిరాల మధ్య కొత్త పుంతలు తొక్కుతోంది కూడా. ప్రస్తుతం గణేష్ నవరాత్రి వేడుకలు వీరి మధ్య రాజకీయ వేడుకలుగా మారిపోయాయి. ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌తోపాటు సత్యనారాయణరెడ్డి కూడా పోటాపోటీగా ఉత్సవాలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో తానే పోటీ చేస్తానని ఓపెన్‌గానే కామెంట్స్ చేస్తున్నారట సత్యనారాయణరెడ్డి. ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగానూ ఉన్నారు. ఋఅ బోర్డు సభ్యుడు కూడా. అధిష్ఠానం దృష్టిలో ఉన్నప్పటికీ.. కనిగిరి వైసీపీలో క్రమేపీ పెరుగుతున్న వ్యతిరేకతే కొత్త చర్చకు ఆస్కారం కల్పిస్తోంది. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదట్లో సొంత సామాజికవర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అయినప్పటికీ ఆయన సామాజికవర్గానికి చెందిన ఓ జడ్పీటీసీ కొందరితో కలిసి వేరు కుంపటి పెట్టుకున్నారు. జిల్లా వైసీపీ నేతలతో టచ్‌లో ఉండి ఆ జడ్పీటీసీ కనిగిరిలో రాజకీయాలు చేస్తున్నారట. ఇప్పుడు రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ సత్యనారాయణరెడ్డి వంతు వచ్చింది. ఆయన మాత్రం లోకల్ నినాదాన్ని గట్టిగా నమ్ముకున్నారు. ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్న వైసీపీ నేతలు, శ్రేణులతో టచ్‌లోకి వెళ్తున్నారట.తనకు మద్దతిచ్చే పార్టీ నేతలతో కలిసి కనిగిరిలో సత్యనారాయణరెడ్డి పర్యటనలు చేయడం వైసీపీలో చర్చగా మారింది. నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల నుంచి ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌కు, సత్యనారాయణరెడ్డికి ఆహ్వానాలు వెళ్లాయట. ఆ పిలుపులు అందుకుని.. మందీమార్బలంతో మండపాల దగ్గరకు వెళ్తున్నారు. పోటాపోటీగా నినాదాలు హోరెత్తి పోతున్నాయి. వచ్చే ఎన్నికల్లో కనిగిరి వైసీపీ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యేకే దక్కుతుందో.. లోకల్ నినాదం వర్కవుట్ అయ్యి సత్యనారాయణరెడ్డికి ఛాన్స్ ఇస్తారో కానీ.. స్థానిక రాజకీయం మాత్రం సెగలు రేపుతోంది. పరిస్థితులను అనుకూలంగా మలుచుకునేందుకు బుర్రకు బుర్రా పదును పెడతారో లేదో అనే చర్చ ఉంది. మరి కనిగిరి వైసీపీలో ఏం జరుగుతుందో చూడాలి.

## బీసీ ధర్మపోరాటం దీక్షపై సమావేశమైన తెలుగు తమ్ముళ్లు, బీసీ నాయకులు..



విశాఖపట్నం ప్రజాపాలన ప్రతినిధి: గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయం జరిగిన బి సి ధర్మాపోరాట దీక్ష పత్రిక ప్రకటన సమావేశానికి కు విచ్చేసిన గాజువాక బి సి కుటుంబ సభ్యులు గాజువాక నియోజకవర్గ బి సి విభాగం అధ్యక్షులు తమిరె శివప్రసాద్ రావుకి మరియు గాజువాక నియోజకవర్గ బి సి విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు కి కార్యవర్గ సభ్యులు చిక్కాల సత్తిరాజు కి ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు అందరికి పేరు పేరున ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాము..తమ్మిన విజయ్ కుమార్. విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ బి సి విభాగం అధ్యక్షులు..

## ఎంపీడీవో కేఆర్ విజయ రూ 40000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు



.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా:ప్రజాపాలన ప్రతినిధి: వి.గన్నవరం ఎంపీడీవో కేఆర్ విజయ రూ 40000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.రాజులపాలెం గ్రామ ఉపసర్పంచ్ నంబూరు విజయలక్ష్మి ఎంపీ ల్యాడ్స్ నిధుల మంజూరు లో భాగంగా మండల పరిషత్ నుంచి 10 శాతం నిధులు వ్యాచింగ్ గ్రాంటుకు అనుమతి ఇవ్వాలని కోరిన నేపథ్యంలో...ఎంపీడీవో రూ.50000 డిమాండ్ చేశారు మొదటి విడతగా విజయలక్ష్మి 10000 ఇచ్చి ఏసీబీ ని ఆశ్రయించారు.రెండో విడతగా రూ.40000 ఈరోజు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు..

# దసరా రద్దీ షురూ

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: దసరాకు ఇంకా దాదాపు నెల రోజులు టైమ్ ఉంది. నగరాల్లో స్థిరపడిన వారు పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్తుంటారు. అది కూడా రైలు ప్రయాణాలకే మొగ్గు చూపిస్తారు. దూర ప్రాంతాల వెళ్లేవారు నెలరోజులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటారు. రద్దీ కారణంగా దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రత్యేక రైళ్లు నడిపిస్తుంది. అయితే ఈ సారి మాత్రం పండుగకు నెలరోజుల ముందు నుంచే ప్రధాన రైళ్లల్లో సీట్లన్నీ బుక్ అయిపోయాయి. వెయిటింగ్ లిస్ట్ విపరీతంగా పెరిగిపోతోంది. అక్టోబరు 3న దుర్గాష్టమి, 4న మహార్నవమి, 5న విజయదశమి కావడంతో ఈ నెల 30 నుంచి అక్టోబర్ 2 వరకు ఎక్కువ ప్రయాణాలు ఉన్నాయి. ఆ రోజుల్లో నడిచే రైళ్లన్నీ ఇప్పటికే నిండిపోగా.. వెయిటింగ్ లిస్ట్ వందల్లో ఉంది. కొన్ని రైళ్లల్లో అయితే వెయిటింగ్ లిస్ట్ పరిధి దాటిపోయి ఎర్రర్ చూపిస్తోంది. ఫలక్‌నుమా, గౌహతి, కోణార్క్, ఈస్ట్‌కోస్ట్, విశాఖ, హౌరా, తిరుపతి, పూరి రైళ్లలో ఖాళీ లేకపోగా నిరీక్షణ జాబితా 100-200 వరకు ఉన్నాయి. పండగకు ఎలాగైనా ఊర్లకు వెళ్లాలనుకునేవాళ్లు స్లీపర్ క్లాస్‌కు బదులు కొంత ఎక్కువ మొత్తం వెచ్చించి ఏసీ త్రీ టైర్‌లో వెళ్లాలనుకుంటున్నప్పటికీ అందులోనూ టిక్కెట్లు దొరకడం లేదు. ఇంటర్‌సిటీ, డబుల్‌డెక్కర్ వంటి కొన్ని సర్వీసుల్లో మాత్రమే సీట్లు ఇంకా ఖాళీగా ఉన్నాయి.మరోవైపు.. బస్సు ఛార్జీలు కూడా అధికంగా ఉన్నాయి. ఇప్పటికే వివిధ సెస్సులు, డీజిల్ ధరల పెరుగుదలతో ఆర్టీసీ ఛార్జీలు పెంచేసింది. ప్రైవేటు సర్వీసులు వీటికి రెట్టింపు ధరలను ప్రయాణీకుల నుంచి వసూలు చేస్తున్నాయి. రైళ్లలో స్లీపర్‌క్లాస్ ఛార్జీలతో పోలిస్తే ఆర్టీసీ ఛార్జీలే అధికంగా ఉండడంతో ప్రయాణీకులపై పెను భారం పడుతోంది. సూపర్ లగ్జరీ, ఏసీ ఇంద్రలో టిక్కెట్ ధరలు విపరీతంగా పెరిగాయి. సాధారమంగా విజయవాడ నుంచి శ్రీకాకుళం రోడ్ స్టేషన్ కు రైళ్లలో స్లీపర్ క్లాస్‌కు రూ.320 కాగా.. బస్సులో రూ.830 ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# పొట్ట కొవ్వు తగ్గించే డైట్ ఏది?

బరువు తగ్గడం కోసం వ్యాయామం చేయడం, సమతులాహారం తీసుకోవడం, సరిపడా నీళ్లు తాగడంతోనే సరిపెట్టుకోకూడదు. బరువు తగ్గడానికి అవరోధంగా నిలిచే పదార్థాల గురించి తెలుసుకుని, వాటికి దూరంగా ఉండాలి. మరీ ముఖ్యంగా పొట్ట కొవ్వు కరగడం కోసం, బ్రెడ్ లాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలి.

ఎన్‌రిచ్‌డ్ బ్రెడ్... వద్దుపొట్ట దగ్గరి కొవ్వు కరగాలంటే, రిఫైన్డ్ కార్బ్స్ తినడం మానేయాలి. వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగడంతో పాటు, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ కూడా పెరుగుతుంది. బజార్లో మనకు వైట్ బ్రెడ్‌తో పాటు, ఎన్‌రిచ్‌డ్ బ్రెడ్స్ కూడా దొరుకుతున్నాయి. ఇవన్నీ రిఫైనింగ్ ప్రాసెసను ముగించుకున్న తర్వాతే మార్కెట్లోకి అడుగు పెడతాయి. ఈ రిఫైనింగ్ ప్రక్రియలో భాగంగా వీటి నుంచి ప్రయోజనకరమైన పీచు, పోషకాలను తొలగించి, సింథటిక్ రూపంలోని పోషకాలను జోడించడం జరుగుతుంది. కాబట్టి బ్రెడ్‌ను కొనే సమయంలో, ప్యాకెట్ల మీద 'ఎన్‌రిచ్‌డ్' అనే పదం కోసం వెతికి, ఆ కోవకు చెందిన బ్రెడ్స్‌ను కొనడం మానుకోండి. వీటికి బదులుగా హోల్ వీట్ లేదా హోల్ గ్రెయిన్ బ్రెడ్స్‌ను ఎంచుకోండి. మరికొన్ని మెలకువలుపొట్ట దగ్గరి మొండి కొవ్వు కరగాలంటే, రిఫైన్డ్ కార్బ్స్‌ను వదిలి, హోల్ గ్రెయిన్స్‌ను ఎంచుకోవడంతో పాటు, లీన్ ప్రొటీన్‌ను కూడా తీసుకోవాలి. ఈ రకం ప్రొటీన్‌తో మెటబాలిజం పెరగడంతో పాటు, ఎక్కువ సమయం పాటు ఆకలి వేయకుండా ఉంటుంది. మెటబాలిజం పెరగడం వల్ల బరువు తగ్గడంతో పాటు, ఆకలి తగ్గడం వల్ల క్యాలరీలు, చక్కెరలతో నిండిన చిరుతిళ్లకు దూరంగా ఉండగలుగుతాం. అతి తక్కువ క్యాలరీలతో, అత్యంత నిష్ఠగా డైటింగ్ చేయడంతో ఒరిగే ప్రయోజనం కంటే, ప్రతిరోజూ క్రమం తప్పకుండా సరిపడా లీన్ ప్రొటీన్ తినడం దక్కే ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది.

## "షాదీ తోఫా" తో ఆదుకుంటున్న మైనార్టీల బంధువు జగనన్న కు కృతజ్ఞతలు షేక్ గౌస్ మొహిద్దిన్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: షాదీ తొఫా పథకం క్రింద పేద ముస్లిం మైనారిటీల జీవితాలలో వెలుగులు నింపుతున్న. ముస్లిం మైనార్టీల బంధువు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీలందరం,రుణ పడి ఉంటామని, ఆయన చేస్తున్న మేలును ఎవరూ మర్చిపోరని వైసిపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దిన్ అన్నారు. అక్టోబరు ఒకటవ తేదీ నుండి పేద ముస్లిం ఆడపిల్లల వివాహాల కోసం ప్రభుత్వం లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో గౌస్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్ వించిపేట లో జగనన్న కు ధన్యవాదాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్వర్గీయ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, వైఎస్ జగన్ ఫ్లెక్సీ కి పాలాభిషేకంచేశారు.ఆనందంతోమిఠాయిలుపంచుకున్నారు.ఈ సందర్భంగా గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం షాది ముబారక్ పేరుతో అర కొరగా కొద్ది మందికి మాత్రమే యాభై వేల రూపాయలు చొప్పున ఇచ్చి చేతులు దులుపుకుంటే...98 శాతానికి పైగా ఎన్నికల హామీలను నిలబెట్టుకున్న నేటి వైఎస్ జగన్ ప్రభుత్వం "షాదీ తోఫా" పథకం క్రింద అర్హులైన ప్రతీ ముస్లిం యువతి వివాహానికి లక్షరూపాయలు ఇవ్వనుండటం చాలా సంతోషకరం అని, దీనికి మైనారిటీలందరమూ శ్రీ వైఎస్ జగన్ కి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేస్తున్నామని తెలిపారు. షాదీ తోఫా ద్వారా మైనారిటీల పక్షపాతి జగన్ అనేది మరో సారి నిరూపితం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సల్మా సుల్తానా,అబ్దుల్ కరీం,ఎండి. సాదిక్, షేక్ అస్మా, ఇస్మాయిల్,గౌసియా, రెహ్మతున్, బాషా, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కాలనీ వాసుల ఇల్లు పరిష్కరించేందుకు కలెక్టర్ ఢిల్లీ రావు తో కలిసి ఫీల్డ్ విజిట్ చేశాం - వెలంపల్లి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం.కార్పొరేటర్. మైలవరపు రత్నకుమారి 44వ డివిజన్ లో గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మరియు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పాల్గొని పెద్దనపూడి వారి వీధి. తదితర ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగితెలుసుకున్నారు..అనంతరం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం చేశారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 139వ సచివాలయంలో పర్యటించడంజరిగిందన్నారు.ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్తే ప్రజలు ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.లేబర్ కాలనీ వాసుల ఇళ్ళ సమస్యలు పరిష్కరించేందుకు కలెక్టర్ తో కలిసి ఫీల్డ్ విజిట్ కూడాచెయ్యడంజరిగిందన్నారు.ఇళ్ళ మధ్యలో వున్న భవాని గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ అక్కడనుండి మార్చేందుకు కృషి చేస్తాం అన్నారు.బడుగు బలహీనర్గాలు మరియు మైనారిటీ సోదరులకు నూతనంగా ఇవ్వబోతున్న కళ్యాణ మస్తు పథకం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.గతంలో దుల్హాన్ పథకం పేరుతో మైనారిటీలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.ఎన్నికల మొక్కు బడిగా పెట్టిన దుల్హాన్ అమలు చెయ్యలేకపోయారాన్నారు.గతంలో కంటే రెంటిపు ప్రోత్సాహం ఇచ్చేందుకు బీసీ ఎస్ సి ఎస్టీ మైనారిటీలకు ప్రవేశ పెట్టిన కళ్యాణ మస్తు పథకం పట్ల ప్రజలు జగనన్నకు జైజైలు కొడుతున్నరన్నారు.మైనారిటీల పై దేశ ద్రోహం కేసు పెట్టించిన దుర్మార్గుడు చంద్రబాబు అన్నారు.14 ఏళ్ల ముఖ్యమంత్రి గా వున్న సమయంలో ప్రజలకు సంక్షేమ అభివృద్ధికి నోచుకోని వ్యక్తి చంద్రబాబుఅన్నారు.చంద్రబాబు కి చావు గతిపట్టిందన్నారు.చంద్రబాబు లాంటి దుర్మార్గులను భగవంతుడు,ప్రజలు క్షమించరన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ...,44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి,.. మైలవరపు దుర్గారావు.., వెలంపల్లి సుబ్బారావు,.. చిట్టూరి రాఘవరావు,కారంశెట్టి రాధా,రామలింగేశ్వరరావు,గల్లా భగవాన్ దాన్,వళ్ళం రవికుమార్,అంకాన నాగరాజు,వివిధ డివిజన్ల కార్పొరేటర్ల,వివిధ కార్పొరేషన్లచేర్మెన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీస్ మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## జనం మెచ్చుకునే నాయకుడు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం: దేవినేని



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు నియోజకవర్గం తూర్పు నియోజకవర్గ దేవినేని అవినాష్. మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు యస్సీ, యస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలతో పాటువికలాంగులు, భవన నిర్మాణ కార్మిక పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహలు సందర్భంగా వారికి అండగా నిలిచి ఆదుకునేందుకు వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టి మేనిఫెస్టోలో 98.55 శాతం హామీలు అమలు చేశారు అని అవినాష్ తెలిపారు. ఈ పథకం వచ్చే అక్టోబర్ 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు అవుతుంది అని గత ప్రభుత్వంలో ఏదో లబ్ధిదారులను మభ్య పెట్టేందుకు ఎన్నికల ముందు చాలీ చాలని నిధులతో పథకాన్ని అటక ఎక్కిస్తే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాత్రం ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు లక్ష రూపాయలు, ఎస్సీ ఎస్టీ కులాంతర వివాహాలకు 1.20 లక్షల రూపాయలు, బిసి లకు 50 వేళ రూపాయలు, బిసి కులాంతర వివాహాలకు 75 వెలు, మైనారిటీలకు లక్ష రూపాయలు, వికలాంగులకు లక్ష రూపాయలు, భవన నిర్మాణ కార్మికులకు 40 వేళ రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. కాబట్టి ఆయా వర్గాల ప్రజానీకం అంతా ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,19వ డివిజన్ కార్పొరేటర్ రహేన నాహిద్,కో ఆప్షన్ మెంబెర్ అలీమ్,సీనియర్ నాయకులు వలి, వైస్సార్సీపీ నాయకులు నహీద్, షేక్ సుభాని,జగ్జీవన్ రావ్, చింతగుంట విజయ్, పోతురాజు, నూరి, ప్రసాద్ తిరుపతి,నాగ లత సలీం,పిల్లి వెంకట్, రాము రత్నకుమారి,అనిత, రమ, భత్తులు నాగేశ్వరరావు, అబ్బాస్.బినియమిన్, బాబు బాయ్ ,అస్గర్ ఏసుబాబు, ప్రతాప్,మౌలాలి ,రామ్,జావిద్ పటాన్ పాల్గొన్నారు.

## శివ సాయి గణపతి సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ...



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వినాయక చవితి సందర్భంగా చివరి రోజున భక్తిశ్రద్ధలతో భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.శివ సాయి గణపతి సేవ సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక 47 వ డివిజన్లో లలితా బార్ ఎదురుసందు నందు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడిసత్యానారాయణ. టి కిరణ్ కుమార్,47వ డివిజన్అధ్యక్షులు,సింహచలం ట్రస్టీ కూరాకుల నాగ,అలుమురి పుండరీ, గుండు అశోక్, కే ఎన్ ఆర్. సుమన్ , పరాల లెనిన్,నల్లబిల్లి అంజనీయులు,పేసి,జోజి, శంకర్,బడా, సుమంత్,తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని సభ్యత సంస్కారం నేర్చుకో: రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాల ప్రసాద్



నందిగామ,ప్రజాపాలన ప్రతినిధి: : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్ మీద కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మరియు చెన్నుపాటి గాంధీ పై పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు .ఈ సందర్భంగా జ్వాల ప్రసాదు మాట్లాడుతూ కొడాలి నాని నువ్వు ఇంకా క్లీనర్ భాష మార్చుకోలేదు,ఎమ్మెల్యే అయ్యారు,మంత్రి పదవి చేసారు, ఉన్నత స్థానంలో ఉండి ఇంకా క్లీనర్ స్థాయి నుండి బయటకి రావాలన్నారు.ఎప్పుడూ అదే నీచమైన భాష ,సంస్కృతి, ఒక ప్రజాప్రతినిధికి ఉండవలసిన లక్షణాలు ఒక్కటి కూడా నీకు లేవు.సభ్యత సంస్కారం లేకుండా ముందు నీ భాష మార్చుకో, నువ్వు ఇలానే మాట్లాడుతుంటే ప్రజలే నిన్ను అసహ్యించుకుంటారు.ఈ స్థాయిలో ఉన్నావు అంటే చంద్రబాబు పుణ్యం అటువంటి ఆయన మీద ఆయన కుటుంబ సభ్యుల మీద ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. పోలీసులు కూడా గుర్తుపెట్టుకోవాలి ఎవరయితే అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారో వాళ్ళు అందరూ తప్పనిసరిగా శిక్ష అనుభవిస్తారు.చెన్నుపాటి గాంధీ విషయంలో కూడా రాజకీయం చేశారని, గాంధీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని జ్వాలా ప్రసాద్ తెలిపారు.

## మాజీ కేంద్ర మంత్రి సినీ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజుకి ఘన నివాళులు



విజయవాడ:ప్రజాపాలన ప్రతినిధి: కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ లో రెబల్ స్టార్ కృష్ణంరాజు కి నివాళులు..నటనకే రారాజు రెబల్ స్టార్ కృష్ణంరాజు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయవాడ కృష్ణంరాజు ప్రభాస్ యువసేన ఆధ్వర్యంలో దివంగత మాజీ కేంద్ర మంత్రి, రెబల్ స్టార్ కృష్ణంరాజు కి నివాళులు అర్పించారు.ఆయన మృతి సినీ రంగానికి ప్రేక్షకులకు తీరని లోటు అని పలువురు అన్నారు. తొలుత కృష్ణంరాజు కి ఘన నివాళులర్పించారు. కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతినితెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి గా ఆయన సేవలను కొనియాడారు. అలాగే సినీనటుడు గా ఆయన అధిరోహించిన శిఖరాలను గుర్తు చేసుకున్నారు. విజయవాడ కృష్ణంరాజు ప్రభాస్ యువసేన అధ్యక్షులు పట్నాల హరిబాబు, కార్యదర్శి యేమినేని వెంకట రమణ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో.. విజయనగరం బీజేపీ ఇన్చార్జ్ అడ్డూరి శ్రీరామ్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్ ,బిజెపి నాయకులు కిలారి శ్రీనివాసరావు , యర్రా రవికుమార్, ఎర్ర సునీత, కృష్ణంరాజు వీరాభిమానులు, అభిమానులు భాడిత గంగాధర్. బాడీత శివ రాంబాబు.. పిల్ల సుధాకర్.. వాసు.. శ్రీహరి. సుమన్. బంటి. తదితరులు పాల్గొన్నారు .

## 53వ డివిజన్లో సీఎం జగనన్నకు మహిళలు పాలతో కృతజ్ఞతాభిషేకం తెలిపారు..



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన కొత్త పథకాలకు ప్రజలు అభినందనలుతెలుపుతున్నారు. వైయస్సార్ కళ్యాణమస్తు / వైయస్సార్ షాదీతోఫా పథకం ప్రకటించిన మన ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి కి మరియు మన. పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక, కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ సమక్షంలో 53. డివిజన్లో పార్టీ నాయకులు. మరియు మహిళలు జగనన్న పై ఉన్న వాళ్ళ అభిమానాన్ని పాలాభిషేకం చేయడం జరిగింది... కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు మాట్లాడుతూ. ఇంతకుముందు ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలుపరచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని, చరిత్రలోనే జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని, రాజకీయాలతో, పార్టీలతో,కులాలతో, మతాలతో సంబంధం లేకుండా ఆన్లైన్ ప్రక్రియ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం భారతదేశం ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అప్పాజీ తెలిపారు...ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ప్రతి రోజు డివిజన్ లో మరియు సచికాలయంలో కూడా అందుబాటులో ఉంటానని ఏదేని సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గురుమహంతు మహేష్, అక్రమ్, కుందూరు సుబ్బారెడ్డి, పదాల రాజేష్, తాతపూడి చందూ, అజయ్, ముదిలి శ్రీను, రెహమాన్ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ట్రోలర్ల నోళ్లు మూయించిన బన్నీ..!



కేంద్ర మాజీ మంత్రి సీనియర్ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు మరణంతో ఇండస్ట్రీలో తీవ్రవిషాదం నెలకొంది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణంరాజు.. ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల సినీ రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియాలో తమ సంతాపం వ్యక్తం చేశారు. అలానే ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కృష్ణ - చిరంజీవి - మోహన్ బాబు - మహేష్ బాబు - పవన్ కళ్యాణ్ - ఎన్టీఆర్ వంటి స్టార్స్ ట్విట్టర్ వేదికగా సంతాపం ప్రకటించడమే కాదు.. జూబ్లీ హిల్స్ లోని కృష్ణంరాజు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. అయితే అల్లు అర్జున్ మాత్రం కృష్ణంరాజు మరణంపై ట్వీట్ చేయకుండా.. తనకు సైమా అవార్డ్ దక్కడం పై పోస్ట్ పెట్టడంపై ట్రోల్స్ వచ్చాయి. సైమా అవార్డ్స్ అందుకున్న మిగతా నటీనటులంతా సీనియర్ నటుడి మరణ వార్త విని తమ అవార్డుల గురించి ట్వీట్ చేయలేదు.. కానీ బన్నీ ఎందుకు ఇలా చేసాడు అని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చించుకున్నారు. రియల్ లైఫ్ లో ప్రభాస్ మరియు బన్నీ మంచి ఫ్రెండ్స్ గా ఉంటారు. అలాంటిది ఆయన పెదనాన్న మృతిపై సంతాపం ప్రకటించకుండా.. తన అవార్డ్ గురించి పేర్కొందమేంటని ఓ వర్గం నెటిజన్లు అల్లు అర్జున్ పై మండిపడ్డారు. సైమా కోసం బెంగుళూరు వెళ్లిన విజయ్ దేవరకొండ - నవీన్ పొలిశెట్టి లాంటి హీరోలు కూడా హైదరాబాద్ వచ్చి కృష్ణంరాజు పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తే.. అల్లు అర్జున్ మాత్రం ట్వీట్ కూడా పెట్టలేకపోయాడని విమర్శించారు. అయితే బన్నీ సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించడమే కాదు.. ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు.

## కాలేజ్ కెళ్లే పాపాయిలా పరవశంలో అనుష్క



అనుష్క శర్మ సంతోషకరమైన క్షణాలను ఆస్వాధిస్తోంది. తరచుగా సోషల్ మీడియా పోస్ట్ లు దీనిని ఆధారం. తదుపరి కొంత గ్యాప్ తర్వాత తాను నటించిన తాజా చిత్రం చక్దా ఎక్స్ప్రెస్ ప్రమోషన్స్ కోసం సిద్ధమవుతోంది. అయితే ఇలాంటి బిజీ సమయంలోనూ అనుష్క శర్మ సామాజిక మాధ్యమాల వేదికగా ఫ్యాన్స్ కి టచ్ లో ఉంటోంది. ఆమె అక్కడ తన అనుభవాలతో పాటు ఇతర వినోదం పంచే విషయాలను కూడా షేర్ చేస్తోంది. కొద్దిసేపటి క్రితం తన ఇన్ స్టాలో కుమార్తె వామికతో కలిసి ఆమె సందర్శించిన పార్క్ నుండి ఓ ఫోటోని పంచుకుంది. ఆ ఫోటోల్లో ఒక స్కూల్ పాపాయిలా ఎంతో ఆస్వాధిస్తూ కనిపించింది. కూతురు వామికతో కలిసి ఒక పార్కులో ఇలా కనిపించగా అది చూపరులను ఆకట్టుకుంది. ఈ ఫోటోల్లో ఒక పార్క్ లో తన సమయాన్ని ఆస్వాదిస్తూ ఉల్లాసంగా నవ్వుతూ కనిపిస్తుంది. సింపుల్ గా క్యాజువల్స్ ధరించి రిఫ్రెష్ లుక్ తో కనిపించింది. షేడెడ్ లేత-నీలం డెనిమ్ ప్యాంటు తెల్లటి టీ-షర్ట్ ధరించి కనిపించింది. నేను మా కూతుర్ని తీసుకెళ్లిన ప్లే పార్క్ ఇది (నవ్వుతూ ఎమోజి) అని అందమైన వ్యాఖ్యను జోడించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే..చక్దా ఎక్స్ ప్రెస్ చిత్రంలో భారత మాజీ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి పాత్రలో కనిపించనుంది. ప్రోసిత్ రాయ్ దర్శకత్వం వహించారు. 2012లో పద్మశ్రీ అందుకున్న రెండవ భారతీయ మహిళా క్రికెటర్ అయిన ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా ఈ సినిమాని రూపొందించారు. నాలుగేళ్ల తర్వాత అనుష్క మళ్లీ నటిస్తోంది. ఆమె చివరిగా 2018లో జీరో చిత్రంలో షారుఖ్ ఖాన్ - కత్రినా కైఫ్ లతో కలిసి కనిపించింది.

## వీరయ్య కోసం వెంకటేష్‌ని దించేస్తున్నారా?




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా 154వ చిత్రంగా బాబి దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. సినిమా టైటిల్ ని బట్టే మాస్ కంటెంట్ తో తెరకెక్కతోన్న చిత్రంగా తెలుస్తోంది. చిరంజీవి పాత్ర ఆద్యంతం ఊర మాస్ గా మలుస్తున్నారు. బాబి మాస్ అభిమానాన్ని మొత్తం రంగరించి చిరు పాత్రని డిజైన్ చేసారు. తన అభిమానమంతా తెరపై కనిపించనుంది. వైజాగ్ వాల్తేర్ నేపథ్యంలో సాగే స్టోరీలో ఇంకా కొన్ని బలమైన పాత్రలు సైతం కనిపిస్తున్నాయి. ఇప్పటికే చిరంజీవి సోదరుడి పాత్రలో మాస్ రాజా రవితేజ నటిస్తున్నారు. ఆ రెండు పాత్రలత మధ్య బలమైన ఎమోషన్ సన్నివేశాలుంటాయని తెలుస్తోంది. రవితేజ తెరపై కనిపించేది కాసేపే అయినా ఉన్నంతసేపు ఓ ఊపు ఊపేసి వెళ్లిపోయేలా పాత్ర ఉంటుందని టాక్. వీరయ్య సవతి తల్లి కుమారుడి పాత్రలో రవితేజ ఆద్యంతం మెప్పిస్తారని టీమ్ ధీమా వ్యక్తం చేస్తుంది. చిరంజీవి మాస్ రోల్ కి ధీటుగానే ఆ పాత్రని తీర్చి దిద్దుతున్నట్లు సమాచారం. అలా రవితేజ ఎంట్రీతోనే వీరయ్య సినిమాపై ఊపు రెట్టింపు అయింది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి వైరల్ గా మారింది. క్లైమాక్స్ లో విక్టరీ వెంకటేష్ కూడా నటిస్తున్నారుట. గెస్ట్ అప్పీరియన్స్ రోల్ కి వెంకీని ఒప్పించినట్లు సమాచారం. మరి ఇందులో వాస్తవం తెలియాల్సి ఉంది. ఇదే నిజమైతే వీరయ్యకి అదనపు అడ్వాంటేజ్ గా కలిసొస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే చిరంజీవి-రవితేజ లాంటి స్టార్లు భాగమయ్యారు. వాళ్లిద్దరికి తోడుగా వెంకీ కూడా రంగంలోకి దిగితే బొమ్మ దద్దరిల్లిపోదు. ముగ్గరు హీరోలకు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. కోట్లాది మంది అభిమానులున్నారు. అలాంటిది ముగ్గురు ఒకే తెరపై కనిపిస్తే సన్నివేశం ఎలా ఉంటుందన్నది మాటల్లో చెప్పలేనిది. సినిమా బిజినెస్ పీక్స్ లో ఉంటుంది. మెగాస్టార్ ఇమేజ్ తోనే కోట్ల వర్షం కురుస్తుంది. రవితేజ...వెంకీ స్టార్ డమ్ కూడా తోడైతే రెట్టింపు బిజినెస్ కి ఛాన్స్ ఉంది. అలాగే చిరంజీవి నటిస్తోన్న మరో సినిమా 'గాడ్ ఫాదర్' లో బాలీవుడ్ లో హీరో సల్మాన్ ఖాన్ నటిస్తోన్న సంగతి తెలిసిందే. సల్మాన్ గెస్ట్ అప్పీరియన్స్ తో గాడ్ ఫాదర్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. మరి ఈ లెక్కలన్నీ బేరీజు వేసి చూస్తే వెంకటేష్ మెగాస్టార్ కోసం మ్యాకప్ వేసుకున్నా? పెద్దగా ఆశ్చర్యపోనవసరం లేదు.

## కార్తికేయ 2 ని తలపిస్తున్న శర్వా 'ఒకే ఒక జీవితం'..!



నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ 2 సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు హిందీలో ఈ సినిమాను విడుదల చేసిన విషయం తెల్సిందే. కార్తికేయ 2 సినిమా అనూహ్యంగా హిందీలో మెల్ల మెల్లగా పుంజుకుని భారీ విజయం ను సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే తరహాలో ఒకే ఒక జీవితం సినిమాకు సంబంధించిన తమిళనాట వసూళ్లు పెరుగుతూ ఉన్నాయని టాక్ వినిపిస్తుంది. శర్వానంద్ హీరోగా రీతూ వర్మ హీరోయిన్ గా రూపొందిన ఒకే ఒక్క జీవితం సినిమాను తమిళంలో కణం పేరుతో విడుదల చేయడం జరిగింది. మొదటి రోజు సినిమాను జనాలు పట్టించుకోలేదు. కానీ మౌత్ టాక్ తో మెల్ల మెల్లగా వసూళ్లు పెరిగాయి. వీకెండ్ లో సినిమాకు మంచి స్పందన దక్కింది. శర్వానంద్ సినిమా తమిళం లో సక్సెస్ అయ్యి చాలా సంవత్సరాలు అయ్యింది. మళ్లీ ఇన్నాళ్లకు తమిళనాట శర్వాకు ఈ సినిమా తో సక్సెస్ దక్కిందని బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శని మరియు ఆది వారాల్లో ఒకే ఒక జీవితం సినిమాకు మెజార్టీ స్థాయి వసూళ్లు నమోదు అయ్యాయి. దాదాపుగా 85 శాతం ఆక్యుపెన్సీ నమోదు అయినట్లుగా తెలుస్తోంది. పదుల సంఖ్యలో థియేటర్లలో హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. తమిళనాట కూడా ఈ సినిమా కణంగా ఆకట్టుకుంటుంది. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా లో అక్కినేని అమల కీలక పాత్రలో నటించిన విషయం తెల్సిందే. సినిమాకు సంబంధించిన టాక్ పాజిటివ్ గా ఉండటం తో వీక్ డేస్ లో అంటే నేటి నుండి వసూళ్లు ఎలా ఉంటాయా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీక్ డేస్ లో స్ట్రాంగ్ గా వసూళు ఉంటే సాలిడ్ ప్రాఫిట్స్ ఖాయం.

## 'లైగర్' పంచాయతీ ఛాంబర్ కి చేరిందా?



సినిమా రిలీజ్ అయి హిట్ అయితే అంతా హ్యాపీ. లేదంటే? అన్ని సమస్యలే. డబ్బు చుట్టూ నడిచే ప్రపంచంలో ఇదంతా సహజమే. నష్టపోయిన నిర్మాత నుంచి పంపిణీదారుడు..బయ్యర్ ప్రతీ ఒక్కరూ లబోదిబో మనక తప్పదు. నష్టం లక్షల్లో ఉన్నా..కోట్లలో ఉన్నా? ఆ సమస్యలు తొలగిపోయే వరకూ అంతా భారంగానే కనిపిస్తుంది. ఆ మధ్య రిలీజ్ అయిన ఆచార్య ఇలాంటి సమస్యనే ఎదుర్కొంది. విషయం సీరియస్ కాకుండానే మెల్లగా ఎలాగూ బయ్యర్లకు కార్యాలయంలో సెటిల్ చేసి పంపించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సినిమా వైఫల్యం చెందితే ఫలితం ఎలా? ఉంటుందన్నది దర్శకుడు కొరటాల శివకి తొలిసారి అర్థమైంది. ప్రస్తుతం లైగర్ విషయంలో కూడా అలాంటి సన్నివేశమే కనిపిస్తుంది. ఇటీవల భారీ అంచనాల మధ్య లైగర్ ప్రేక్షకుల ముందుకొచ్చి వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. పూరి బ్రాండే కావొచ్చు..దేవరొండ ఇమేజ్ నే కావొచ్చు. కారణాలేవైనా బయ్యర్లు మాత్రం తీవ్రమైన నష్టాలు ఎదుర్కొన్నారు. దీంతో వివిధ కేంద్రాల్లో పెద్దమొత్తంలో నష్టపోయిన బయ్యర్లు నష్టాన్ని పూడ్చుకునేందుకు ఛార్మిని ఆశ్రయిస్తున్నట్లు మీడియా లో కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. నష్టాల్ని పూరించే బాధ్యత సైతం పూరి-చార్మి తీసు కుంటున్నారని కూడా వెలుగులోకి వచ్చింది. అయితే ఆ తర్వాతే తాము కూడా చాలా నష్టపోయామని.. తిరిగి చెల్లించేందుకు చేతిలో చిల్లి గవ్వ కూడా లేదని తమ బాధ్యని సైతం వ్యక్తం చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. పూరి-చార్మితో సన్నిహితంగా ఉండేవారు తమ సమస్యని విన్నవించుకోగా..వాళ్లకి ఈ రోజు కాకపోయినా తర్వాతైనా పరిష్కారం చూపించే ఛాన్స్ ఉందని..మిగతా వారి పరిస్థితి ఏంటి? అని మరో డౌట్ కూడా రెయిజ్ అయింది. ఈ నేపథ్యంలో బయ్యర్లు అంతా ఒకేతాటిపైకి వచ్చినట్లు వినిపిస్తుంది. సెడెడ్ బయ్యర్లు సహా అంతా హైదరాబాద్ లోని పూరీ జగన్నాథ్ కార్యాలయంలో కూర్చొని సెటిల్ చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు గుస గుస వినిపిస్తుంది. మరోవైపు ఒక వార్త ప్రకారం పూరి కనెక్ట్స్ కార్యాలయం ఎలాంటి పరిహారం చెల్లించడానికి సిద్ధంగా లేదని వినిపిస్తుంది. దీంతో సమస్య ఫిలిం ఛాంబర్ వరకు వెళ్లిందని తాజా సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్ తమ తదుపరి చిత్రం విడుదలకు వ్యతిరేకంగా వడ్డీతో పాటు పెండింగ్ మొత్తాన్ని చెల్లించేలా ఛాంబర్పై ఒత్తిడి తీసుకురావాలని బయ్యర్లు ప్లాన్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తుంది. దీనిపై అధికారికంగా పూరి కార్యాలయం నుంచిగానీ...బయ్యర్ల నుంచి గానీ ఎలాంటి సమాచారం లేదు.

## విజయ్ వరిసు నాన్ థియేట్రికల్ రైట్స్ భారీ ధరకు!




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ యొక్క వరిసు షూటింగ్ అక్టోబర్ నాటికి పూర్తి కానుంది. ఈ చిత్రం పై సౌత్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ చిత్రం కి సంబంధించిన నాన్ థియేట్రికల్ రైట్స్ విషయం పై లేటెస్ట్ అప్డేట్ ఉంది. ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా ఏకంగా 120 కోట్ల రూపాయలు రాబట్టిందన్న మాట. దీని ప్రకారం, డిజిటల్ హక్కులను ప్రైమ్ వీడియో 60 కోట్లకు కొనుగోలు చేసింది. మరియు శాటిలైట్ హక్కులను సన్ నెట్‌వర్క్‌కు దాదాపు 50 కోట్లకు విక్రయించింది. ఆడియో రైట్స్‌కి దాదాపు 10 కోట్ల బిజినెస్ జరిగింది. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజయ్ సరసన హీరోయిన్ గా రష్మిక మందన్న నటిస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు బ్యాంక్రోల్ చేయగా, మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు.


### పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లి మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లికి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com